



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :137 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 22 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :137 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 22 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*


### అమరావతిలో జీఎల్ సీ సెంటర్...

## దావోస్ లో ప్రకటించిన సీఎం చంద్రబాబు



- సీఐఐ సెంటర్ ను అమరావతి తీసుకువస్తున్నామన్న చంద్రబాబు
- టాటా గ్రూప్ సహకారంతో జీఎల్ సీ ఏర్పాటు
- జీఎల్ సీ లక్ష్యాలను వివరిస్తూ చంద్రబాబు ట్వీట్

పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం చంద్రబాబు దావోస్ లో పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ముమ్మరంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కీలక ప్రకటన చేశారు. అమరావతిలో టాటా గ్రూప్ సహకారంతో భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) గ్లోబల్ లీడర్ షిప్ ఆన్ కాంపిటేటివ్ నెస్ కేంద్రం (జీఎల్ సీ) ఏర్పాటు చేయబోతున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు. "గుణాత్మక విద్య దిశగా విద్యా వ్యవస్థలో మార్పులు, భవిష్యత్ అవసరాలకు

వివరాలు 2లో..

# ఏఐ మాత్రమే కాదు...
# డీప్ టెక్ లోనూ మేం ముందున్నాం

- దావోస్ లో ఏపీ బృందం రెండో రోజు పర్యటన
- అనేక సమావేశాలు, సదస్సుల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్
- ఏపీ ప్రభుత్వం టెక్ ను ఎలా వినియోగించుకుంటుందో వివరించిన మంత్రి



పెన్ పవర్ డెస్క్:దావోస్ లో రెండో రోజు పర్యటన సందర్భంగా ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పెద్ద సంఖ్యలో సమావేశాలు, సదస్సులకు హాజరయ్యారు. దావోస్ బెల్వెడేర్ లో 'కృత్రిమ మేధ సద్వినియోగంతో తెలివైన, స్థిరమైన భవిష్యత్ నిర్మాణం ( AI for Good - Shaping a Smarter, Sustainable Tomorrow) అనే అంశంపై ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి కూడా హాజరయ్యారు. ఈ సమావేశానికి సంధాన కర్తగా ఎన్డీటీవీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ విష్ణు సోం సంధానకర్తగా వ్యవహరించగా, గూగుల్ క్లౌడ్ గ్లోబల్ రెవెన్యూ ప్రెసిడెంట్ మాట్ రెన్నర్, బిల్ మిలిందా గేట్స్ డైరక్టర్, ప్రోగ్రామ్ అడ్వకసీ అర్చనా వ్యాస్, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ సీనియర్ రిసెర్చ్ అసోసియేట్ డేనియల్ సస్ కైండ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నారా లోకేశ్ మాట్లాడుతూ... నేటి అధునాతన సాంకేతిక యుగంలో సులభతరమైన పాలనా విధానాల అమలు కోసం ఏఐని వినియోగించేందుకు ప్రపంచదేశాలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గు చూపుతున్నాయని వివరించారు. ఈ ఏడాది గ్లోబల్ ఏఐ మార్కెట్ 243 బిలియన్ డాలర్లకు చేరుకోనుందని, ఇది 2030 నాటికి ప్రతిఏటా 27.67 శాతం వృద్ధి సాధిస్తుందని అంచనా అని వెల్లడించారు.

**టెక్ వినియోగంలో ఏపీ నెంబర్ వన్**

ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం సుపరిపాలన, సామాజికాభివృద్ధికి ఏఐ,

వివరాలు 2లో..

## మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు

- ఒడిశా-ఛత్తీస్ గఢ్ బోర్డర్ లో భారీ ఎన్ కౌంటర్
- మొత్తం 16 మంది మావోలు హతం
- దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామన్న అమిత్ షా



పెన్ పవర్ డెస్క్:ఒడిశా-ఛత్తీస్ గఢ్ బోర్డర్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో 14 మంది మావోయిస్టులను భద్రతాబలగాలు కాల్చి చంపాయి. నిన్న జరిగిన

వివరాలు 2లో..

### టర్కీలో ఘోరం: హెూటల్ లో

## భారీ అగ్నిప్రమాదం.. 66 మంది మృతి



పెన్ పవర్ డెస్క్:టర్కీలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది..నార్త్ వెస్ట్ టర్కీలోని స్కై రిసార్ట్ హెూటల్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో 66 మంది మరణించగా 51మంది గాయపడినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో హెూటల్ భవనంపై నుంచి దూకి తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు కూడా మరణించినట్లు తెలుస్తోంది. మంగళవారం ( జనవరి 21, 2025 ) జరిగిన ఈ ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.గాయపడ్డవారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా.. 17 మంది డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లినట్లు తెలుస్తోంది. స్కై రిసార్ట్ లోని 12 అంతస్తుల హెూటల్లో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మంగళవారం

వివరాలు 2లో..

## ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్లో.. ఇద్దరు తెలంగాణ వాళ్లు మృతి



పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్ గఢ్.. ఒరిస్సా సరిహద్దుల్లోని మెయిన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ సంచలనంగా మారింది. 2025, జనవరి 21వ తేదీ తెల్లవారుజామున జరిగిన ఈ ఎన్ కౌంటర్లో 14 మంది నక్సల్స్ చనిపోయారు. భద్రతాబలగాలు, నక్సల్స్ మధ్య జరిగిన కాల్పుల్లో వీళ్లు చనిపోయినట్లు కేంద్ర హెూంశాఖ ప్రకటించింది. భద్రతా

వివరాలు 2లో..

## జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ కమిషనరేట్ లో మాధవీలత ఫిర్యాదు

- జేసీ వ్యాఖ్యలతో తాను ఎంతో ఆవేదనకు గురయ్యానన్న మాధవీలత
- తన కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారని వెల్లడి
- అసభ్యకరంగా మాట్లాడి క్షమాపణ చెబితే సరిపోతుందా? అని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:టీడీపీ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ పోలీసులకు సినీ నటి మాధవీలత ఫిర్యాదు చేశారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ కు వెళ్లిన ఆమె... జేసీపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ...

వివరాలు 2లో..



## ఏపీలో డీఆర్వో నిర్వాకం: రివ్యూ మీటింగ్ లో ఆన్లైన్ రమ్మీ గేమ్ ఆడుతూ బిజీ



పెన్ పవర్ డెస్క్:చేస్తుందేమో బాధ్యత గల రెవెన్యూ అధికారి ఉద్యోగం పైగా కలెక్టరేట్ లో రివ్యూ మీటింగ్.. ఎంతో బాధ్యతగా ఉండాల్సింది పోయి ఏపీలో ఓ డీఆర్వో రివ్యూ మీటింగ్ లో ఆన్ లైన్ రమ్మీ గేమ్ ఆడుతూ కనిపించాడు. మంగళవారం ( జనవరి 21, 2025 ) అనంతపురంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది...

వివరాలు 2లో..

## బ్యాంక్‌కు తీసుకెళ్లి లాకర్లు ఓపెన్ చేయించారు

- నిర్మాత దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారుల సోదాలు
- సినిమా నిర్మాణాలకు సంబంధించి తమ నివాసం, ఆఫీసుల్లో తనిఖీలు జరుగుతున్నాయన్న భార్య
- ఐటీ అధికారులు అడిగిన డాక్యుమెంట్లు, ఇతర రికార్డులను వారికి అందజేశామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్: ఉదయం నుంచి టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. దీనిపై ఆయన భార్య తేజస్విని స్పందించారు. సినిమా నిర్మాణాలకు సంబంధించి తమ ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు.

వివరాలు 2లో..

## ప్రమాదం ఎట్నుంచి వస్తుందో తెలియదు... బైకర్లకు బాలయ్య సూచన

- హిందూపురంలో జాతీయ భద్రతా వారోత్సవాలు
- అవగాహన సదస్సులో పాల్గొన్న బాలకృష్ణ
- బైకు నడిపేవాళ్లు హెల్మెట్ ధరించాలని స్పష్టీకరణ
- కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచన

పెన్ పవర్ డెస్క్:ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇవాళ హిందూపురం రవాణా అధికారులు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సుకు బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రాణం పోతే మళ్లీ వస్తుందా... అందుకే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బైకులు నడపాలి అని సూచించారు. అలాగే... కార్లు నడిపేవాళ్లు సీట్ బెల్టులు

వివరాలు 2లో..



## కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశంలో కీలక అంశాలు ఇవే



పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్ జల సౌధలో కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం జరిగింది... మంగళవారం ( జనవరి 21, 2025 ) జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలిపారు అధికారులు.కృష్ణా నదీ జలాల మళ్లింపు

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు గుండెపోటు



పెన్ పవర్ డెస్క్:డెహ్రాడూన్ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నేత, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ గుండెపోటుకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు వైద్యులు చికిత్స చేసి స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఎలాంటి ప్రాణప్రాయం లేదని డాక్టర్లు తెలిపారు. 2025, జనవరి 21 రాత్రి ఆయన హైద్రాబాద్‌కు రానున్నారు.తమ అభిమాన నేతకు గుండె పోటు వచ్చిందని తెలియడంతో

వివరాలు 2లో..

## డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దు: జనసేన కేంద్ర కార్యాలయం



- కూటమిలో కలకలం రేపుతున్న డిప్యూటీ సీఎం అంశం
- దీనిపై మాట్లాడొద్దని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన టీడీపీ హైకమాండ్
- సోషల్ మీడియాలో కూడా స్పందించవద్దని జనసైనికులకు జనసేన ఆదేశం

పెన్ పవర్ డెస్క్:డిప్యూటీ సీఎం అంశం ఏపీ రాజకీయల్లో కలకలం రేపుతోంది. కూటమి ప్రభుత్వ పాలన ప్రశాంతంగా కొనసాగుతున్న తరుణంలో... నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ కొందరు టీడీపీ నేతలు చేసిన డిమాండ్ చర్చనీయాంశంగా మారింది. ఈ డిమాండ్ లేవనెత్తుతున్న టీడీపీ నేతల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో జనసేన నేతలు కూడా సీన్ లోకి ఎంటర్ అయ్యారు. లోకేశ్ ను

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# సౌత్ సొమ్ములతో నార్త్... సోకులు

జనాభా తగ్గడం వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు సమీప భవిష్యత్ లో చాలా రకాలుగా నష్టాలు, సవాళ్లు ఎదురవబోతున్నాయి. ఇక్కడి వ్యాపార గ్యాప్, ఉద్యోగాల గ్యాప్ ను ఉత్తరాది రాష్ట్రాలు ఫిలప్ చేసే ఛాన్సెస్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే అది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ప్లంబింగ్ దగ్గర్నుంచి హౌస్ కన్స్ ట్రక్షన్, ఐటీ దాకా నార్త్ జనమే సౌత్ లో పెరుగుతున్నారు. ఇక సౌత్ స్టేట్స్ లో వ్యాపారాలు చేసేందుకు రాజస్థాన్, యూపీ సహా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వలస వస్తున్నారు. మంచి పొజిషన్ కు వెళ్తున్నారు. కారణం ఇక్కడ భారీ గ్యాప్ ఉండడమే. వాళ్ల రాష్ట్రాల్లో పోటీ ఎక్కువుండడం, జనాభా ఎక్కువుండడంతో సౌత్ కు తరలి వస్తూనే ఉన్నారు.రైట్ ఈ ఏడాది జనగణన జరగబోతోంది. ఇది 2026 దాకా కొనసాగుతుంది. ఆ లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన ఉండబోతోంది. అంటే జనం ఎక్కడ ఎక్కువుంటే అన్నేసి నియోజకవర్గాలు పెరుగుతాయన్న మాట. అదే జరిగితే జనం తక్కువగా ఉన్న సౌత్ లో నియోజకవర్గాల్లో పెద్దగా మార్పు ఉండదు. అదే టైంలో నార్త్ లో ముఖ్యంగా యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల విపరీతమైన జనాభాతో ఎక్కువ సీట్లు పెరిగే అవకాశం ఉంటుంది. సీట్లు ఒక్కటే కాదు? నిధుల పంపిణీ కూడా జనాభా ఆధారంగానే జరుగుతుంది. ఇప్పుడు కూడా అలాగే నడుస్తోంది. అందుకే సౌత్ స్టేట్స్ చాలా టెన్షన్, అటెన్షన్ తో ఉన్నాయి. కేంద్రం నుంచి అందాల్సిన నిధులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయజనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుందని, దక్షిణాది-ఉత్తరాది అనే చర్చ వచ్చే ఆస్కారం ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వమే దీనికి స్పష్టమైన విధాన రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటి నుంచో చెబుతున్నారు. దేశ జనాభాలో సౌత్ స్టేట్స్ 18 శాతమే ఉన్నా.. జీడీపీలో వాటా 35శాతంగా ఉంది. అంతెందుకు తలసరి ఆదాయం విషయంలో జాతీయ సగటు కంటే దక్షిణాది రాష్ట్రాలే టాప్. కానీ ఏం లాభం? కేంద్ర నిధుల పంపిణీ మాత్రం జనాభా ఎక్కువున్న రాష్ట్రాలకే ఎక్కువ అన్న ఫార్ములా టోటల్ గా ఎఫెక్ట్ చూపుతోంది.1 970ల్లో కేంద్ర ప్రభుత్వం జనాభా నియంత్రణ కార్యక్రమాలు చేపట్టింది. వీటిని సౌత్ స్టేట్స్ పక్కాగా అమలు చేసి అభివృద్ధికి బాటలు వేశాయి. కానీ ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను కంట్రోల్ చేయలేకపోయాయి. అదుపు చేసుకోకుండా పెంచుకుంటూ వెళ్లాయి. ఇదే ఇప్పుడు సమస్యగా మారుతోంది. జనాభాను నియంత్రించుకుని ఇప్పుడు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది. జన సంఖ్య అదుపు చేసుకోలేకపోయిన ఉత్తరాది రాష్ట్రాలు లాభపడే సీన్ ఏర్పడింది. అందుకే జనాభా ప్రాతిపదికన నిధుల బట్వాడా కాకుండా ఆర్థికంగా మంచి పర్ఫార్మెన్స్ చూపే ఆధారంగా ఇవ్వాలంటున్నారు. అది జరగాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 81కు సవరణ చేయడం ద్వారా దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోకుండా కొత్త ఫార్ములా తీసుకురావాలి. కానీ ఇది చేసేదెవరు? దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల వాదన వినేదెవరన్న చర్చ జరుగుతోంది.. జనవరి నెలకు గానూ కేంద్రపన్నుల్లో రాష్ట్రాల వాటాను ఎలా పంచిందో? మొత్తం లక్షా 73 వేల 30 కోట్లను 28 రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూట్ చేసింది. ఇందులో బిమారూ స్టేట్స్ అని నాలుగు రాష్ట్రాలకు పేరుంది. అవి బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్. ఇందులో బిహార్ కు ఏకంగా 17 వేల 403 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,582 కోట్లు, రాజస్థాన్ కు 10 వేల 426 కోట్లు, ఇక ఉత్తరప్రదేశ్ కు ఏకంగా 31 వేల 39 కోట్లు పంచింది కేంద్రం. ఇది 2025 జనవరి పన్నుల వాటా లెక్కలు. ఇందులో టాప్ త్రీలో బిమారూ రాష్ట్రాలైన యూపీ, బిహార్, మధ్యప్రదేశే ఉన్నాయి. మరి ఆ రాష్ట్రాల నుంచి కేంద్రానికి వెళ్లింది గోరంత. తీసుకున్నవి కొండంత.నిన్న మొన్నటిదాకా భారత్ కు యువతే బలం, యువశక్తి ఎక్కువున్న దేశం అంటూ అంతా మాట్లాడుకునే వారు. కానీ ఇప్పుడు అది తగ్గుతోంది. ఇకపైనా తగ్గుముఖమే పడుతుందని పరిస్థితులు చెబుతున్నాయి. అందుకే గతంలో జనాభా నియంత్రణ అన్న వారే ఇప్పుడు కనండి బాబూ కనండి అంటున్నారు. కథ మార్చాల్సిన టైం వచ్చిందంటున్నారు. లేకపోతే పెను నష్టం తప్పదంటున్నారు. జనాభా పెరగకపోతే నిజంగానే అంత పెద్ద నష్టం ఉందా?జనాభా లెక్కల విషయంలో చైనా నుంచి మొదలు పెడుదాం. ఒకప్పుడు చైనా ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా ఉండేది. కానీ భారత్ దాన్ని అధిగమించింది. సీన్ కట్ చేస్తే ఇప్పుడు వరుసగా మూడో ఏడాది చైనాలో జనాభా తగ్గిపోయినట్లు లెక్కలు రిలీజ్ చేసింది. దీంతో అక్కడ భయాలు పెరుగుతున్నాయి. ఎందుకంటే ఓవైపు వృద్ధుల జనసంఖ్య పెరుగుతోంది. అదే సమయంలో పని చేసే యువత సంఖ్యలో తగ్గుదల స్పష్టంగా కనిపిస్తోంది. చైనా ఒక్కటే కాదు తూర్పు ఆసియాలో, జపాన్, సౌత్ కొరియా, హాంకాంగ్ లోనూ జనాభా పడిపోయింది. ఇందుకు కారణం పెరుగుతున్న ఖర్చులు, విద్య, ఉద్యోగం అనే సరికి పెళ్లిళ్లు, ఆ తర్వాత సంతానాలు వాయిదా పడుతున్నాయి. చైనాకు బలం ఆ దేశ జనాభానే. ప్రపంచంలో ప్రస్తుతం రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఇది ఫస్ట్ ప్లేస్ కు రాకముందే వృద్ధుల సంఖ్య పెరిగి రివర్స్ అవుతుందన్న భయాలు వారిని వెంటాడుతున్నాయి. 2100 నాటికి చైనా జనాభా 73 కోట్లు ఉంటుందన్న అంచనాలు ఆ దేశ ఆర్థికవ్యవస్థకు పెను సవాళ్లే.ఇప్పుడు మనదేశం విషయానికొద్దాం. కొన్ని రాష్ట్రాల్లో విపరీతంగా జనాభా ఉంటే ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం తగ్గుతోంది. సో ఆటోమేటిక్ గా జనాభా ఎక్కువున్న రాష్ట్రాల్లో విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు లేని వారంతా దక్షిణ భారత రాష్ట్రాలకు విపరీతంగా వలస వస్తున్నారు. ఇక్కడున్న జనాభా గ్యాప్ ను వలసలతో ఫిల్ చేస్తున్నారు. ఇది శాశ్వత పరిష్కారం కాదు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా సౌత్ ఇండియన్ స్టేట్స్ కట్టుదిట్టంగా ఆ రూల్ ను ఫాలో అయ్యాయి. ఇంటికి ఒకరు లేదా ఇద్దరి వరకే సంతానాన్ని సరిపెట్టారు. కానీ ఇప్పుడు అలాగే ఉంటే కుదిరే పరిస్థితి కనిపించడం లేదు. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు ప్రతి సందర్భంలోనూ ఇదే మాట మాట్లాడుతున్నారుజనాభానే అసలైన ఆస్తి అన్నది ప్రస్తుతం డౌన్ ట్రెండ్ లో ఉన్న చైనా ఆందోళన చూస్తే అర్థమవుతోంది. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆందోళన చూస్తే అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే జనాభా లేకపోతే ఏ పనీ చేయలేని పరిస్థితి. సంపద సృష్టి, మ్యాన్ పవర్ జెనరేషన్ ఇవన్నీ తగ్గి మ్యాటర్ లేకుండా పోతుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఏపీలో తీసుకొచ్చారు. కానీ ఇప్పుడు దాన్ని తీసేస్తామని పిల్లలు లేని వారికి పోటీకి అనర్హత విధిస్తామంటున్నారు చంద్రబాబు.భారత జనాభా 2060ల నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుందని, ఆ తర్వాత అది క్రమంగా తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఒక్కరిద్దరినే కనాలి. వారికి మంచి చదువు, మంచి ఆరోగ్యం, మంచి భవిష్యత్ కల్పించేలా చూసుకోవాలన్న కాన్సెప్ట్ తో చాలా మంది ఉంటున్నారు. ఇవాళ్టి రోజుల్లో కాస్ట్ ఆఫ్ లివింగ్ చాలా పెరిగింది. ఎంత సంపాదించినా డైలీ ఖర్చులకే సరిపోతుండడంతో మధ్యతరగతి జనం చాలా వరకు ఒకరిద్దరు సంతానంతోనే సరిపెడుతున్నారు. ఈ రోజుల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మందిని కనేందుకు ఎవరూ సిద్ధంగా లేరు. ఎందుకంటే ఆ స్థాయి ఖర్చులను భరించే స్తోమత ఉండడం లేదు. కానీ ఇది దేశానికే అందులోనూ సౌత్ ఇండియాకు పెద్ద ఎత్తున నష్టం కలిగించే పరిణామంగా మారుతోందిజనాభా పెరుగుదల విషయంలో ఇప్పుడు కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఈ ఏడాది జనగణన జరిగే అవకాశం ఉంది. ఆ ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన, నిధుల కేటాయింపులు ఉండబోతున్నాయి. దాంతో దేశానికి ఎక్కువ సంపాదించి పెడుతున్న దక్షిణాది రాష్ట్రాలైనా ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక విపరీతంగా నష్టపోయే ముప్పు ఎదుర్కొంటున్నాయి. అందుకే జనాభా పెంచాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. మరోవైపు జనాభా ప్రకారం కాకుండా రాష్ట్రాల పన్నుల వాటా ఆధారంగా నిధుల డిస్ట్రిబ్యూషన్ ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వాదిస్తున్నారు.

# ఏఐ మాత్రమే కాదు... డీప్ టెక్ లోనూ మేం ముందున్నాం

- మొదటి పేజీ తరువాయి

డీప్ టెక్ వంటి అధునాతన సాంకేతికత వినియోగంలో ముందంజలో ఉందని లోకేశ్ వెల్లడించారు. "ఏపీ పాలనా వ్యవస్థలో ఏఐ వినియోగానికి మేం గూగుల్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థల సహకారాన్ని తీసుకుంటున్నాం. దీనిద్వారా సులభతరమైన పౌర సేవల డెలివరీతోపాటు పాలనా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. గ్లోబల్ వైబ్రన్సీ ఇండెక్స్ లో 4వ స్థానంలో ఉన్న భారతదేశ ఏఐ మార్కెట్ ఈ ఏడాది 27.86 శాతం వృద్ధితో 8.3 బిలియన్ డాలర్లకు చేరుకోబోతోంది. భారత్ లో బలమైన పరిశోధన, అభివృద్ధి, లీడర్ షిప్ ద్వారా శక్తివంతమైన ఏఐ పర్యావరణ వ్యవస్థ ఏర్పాటవుతోంది. భారత బడ్జెట్ లో ఏఐ మిషన్ కోసం రూ.10,354 కోట్లు కేటాయించడం ఏఐలో అగ్రగామిగా ఎదిగేందుకు భారతదేశ నిబద్ధతను సూచిస్తోంది.

సర్వీస్ నౌ, పియర్సన్ సంయుక్త అధ్యయనం ప్రకారం 2028 నాటికి భారతదేశంలో ఏఐ రంగం 2.73 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టించగలదని అంచనా వేసింది

ఏఐ పరిష్కారాల కోసం గూగుల్ తో ఒప్పందం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఏఐ సిటీని ఏర్పాటు చేయ్యాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. రిమోట్ సెన్సింగ్, ఏఐ సాంకేతికలను ఏకీకృతం చేయడం ద్వారా వ్యవసాయ రంగంలో మెరుగైన ఉత్పాదకత కోసం కృషిచేస్తున్నాం. పబ్లిక్ హెల్త్ విభాగంలో ఏఐ వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో ఆరోగ్య సంరక్షణ, సర్వీస్ డెలివరీ మెరుగుదలకు చర్యలు చేపడుతున్నాం.

ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడం, డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, స్థానిక స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థల భాగస్వామ్యంతో వాస్తవ-ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఏఐ వినియోగం విస్తృతమైన ప్రభావాన్ని చూపుతుంది" అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ కమిషనరేట్ లో మాధవీలత ఫిర్యాదు

- మొదటి పేజీ తరువాయి

జేసీ ప్రభాకర్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలతో తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని చెప్పారు. సినిమా హీరోయిన్లు, మహిళలపై అసభ్యకరంగా మాట్లాడి... ఆ తర్వాత క్షమాపణ చెబితే సరిపోతుందా? అని ప్రశ్నించారు. జేసీ వ్యవహరించిన తీరుతో తన కుటుంబ సభ్యులు కూడా భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. సీనియర్ రాజకీయ నాయకుడైన జేసీ ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు.

**అసలేం జరిగిందంటే..?**

న్యూ ఇయర్ సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి తాడిపత్రిలోని జేసీ పార్క్ లో పట్టణంలోని మహిళల కోసం ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో మహిళల కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ కు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి మహిళలు హాజరుకావద్దని చెబుతూ మాధవీలత సోషల్ మీడియాలో

ఓ వీడియో పోస్ట్ చేసింది. జేసీ పార్క్ లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటాయని... మహిళలు అక్కడకు వెళ్లవద్దని సూచింది. దీంతో, ఆమెపై జేసీ విరుచుకుపడ్డారు. మాధవీలతను ఒక ప్రాస్టిట్యూట్ అని సంబోధించారు. ఆ తర్వాత తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పారు.

# ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్లో.. ఇద్దరు తెలంగాణ వాళ్లు మృతి

- మొదటి పేజీ తరువాయి

బలగాల కాల్పుల్లో చనిపోయిన 14 మంది నక్సల్స్‌లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పాక హన్మంతు అలియాస్ రాజేశ్ తివారి స్వస్థలం నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామం. సిద్దిపేట జిల్లా కోహెడకు చెందిన కట్టా రాంచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ కూడా ఈ ఎన్ కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయాడు.

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర బలగాలు నక్సలైట్లు కంచుకోట దండకారణ్యాన్ని గత రెండు రోజులుగా జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలోనే ఛత్తీస్ గఢ్.. ఒరిస్సా సరిహద్దుల్లోని మెయిన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య భీకర ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. దాదాపు రెండు రోజుల పాటు జరిగిన ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఎన్ కౌంటర్ లో పెద్ద ఎత్తున మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కూడా ఉండటం గమనార్హం. సెంట్రల్ కమిటీ మెంబర్, పార్టీ కీలక నేత చలపతి అలియాస్ రామచంద్రా రెడ్డి అలియాస్ జైరామ్ కూడా ఉన్నట్లు పోలీసులు ధృవీకరించారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో కీలక నేతగా ఉన్న చలపతి ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి. చలపతి హెడ్‌పై వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోటి రివార్డు ప్రకటించాయి. ఈ ఎన్ కౌంటర్‌లో ప్రస్తుతం 14 మంది మావోయిస్టులు మృతి చెందగా.. మరికొందరు తీవ్రంగా గాయపడ్డట్లు అధికారులు ధృవీకరించారు. ఘటన స్థలంలో కాల్పులు కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

# కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశంలో కీలక అంశాలు ఇవే

- మొదటి పేజీ తరువాయి

మీద సుదీర్ఘ చర్చ జరిగిందని తెలిపారు అధికారులు. 66:34 వాటాలను అప్పట్లో ఒక్క సంవత్సరం కోసమే ఒప్పుకున్నారని.. 71:29 వాటాలను కేటాయించాలనినేది తెలంగాణ హక్కు అని.. అప్పటివరకు నదీ జలాల వాటాలను 50:50 ఇవ్వాలని కోరినట్లు తెలిపారు అధికారులు. తెలంగాణ నదీ జలాల వాటా పెంచేందుకు ఛైర్మెన్ ఒప్పుకున్నట్లు తెలిపారు.

ఔట్ బేసిన్ మళ్లింపు ఎంత మేర వెళ్తున్నాయి తెలియాలని.. 11 ప్రాంతాల్లో టెలిమెట్రిక్ ఏర్పాటు చేయాలని తెలిపామని అన్నారు.నదీ జలాల వాటాలకు సంబంధించి ఛైర్మెన్ ముగ్గురు సభ్యుల కమిటీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు అధికారులు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణ ఏపీ కి ఇవ్వబోమని స్పష్టం చేశామని.. శ్రీశైలం డ్యాం సేఫ్టీ గురించి చర్చించామని,శ్రీశైలం డ్యామ్ స్లూజ్ రిపేర్ గురించి అడిగినట్లు తెలిపారు అధికారులు.దీంతో పాటు నాగార్జున సాగర్ పర్యవేక్షణ నుంచి సీఆర్పీఎఫ్ ను విరమించుకోవాలని కోరామని.. ఇందుకు 2నెలల సమయం కోరారని... 2 నెలల తరువాత పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు అధికారులు.

# ఏపీలో డీఆర్వో నిర్వాకం: రివ్యూ మీటింగ్ లో ఆన్‌లైన్ రమ్మీ గేమ్ ఆడుతూ బిజీ

- మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశానికి కలెక్టర్లు, జిల్లా పోలీసు యంత్రాంగంతో పాటు పలువురు అధికారులు కూడా పాల్గొన్నారు.ఈ సమావేశానికి హాజరైన అనంతపురం డీఆర్వో మలోలా రివ్యూ మీటింగ్ ని పట్టించుకోకుండా మొబైల్ లో బిజీగా కనిపించరు.. రెవెన్యూ అధికారి కదా ఎదో ఇంపార్టెంట్ పనిలో బిజీగా ఉండుంటారులే అనుకుంటే మన పొరపాటే అవుతుంది.. ఒక పక్క కీలక రివ్యూ మీటింగ్ జరుగుతుంటే ఈయన గారు తీరిగ్గా ఆన్ లైన్ రమ్మీ ఆడుకుంటూ కూర్చున్నారు. ఇందుకు సంబందించిన నెట్టింట వైరల్ అవ్వగా.. డీఆర్వో మలోలాపై కామెంట్ల రూపంలో దుమ్మెత్తి పోస్తున్నారు నెటిజన్స్.

ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కీలక సమావేశంలో ఆన్‌లైన్‌లో రమ్మీ ఆడుతున్న డీఆర్వో మలోలపై విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై వివరణ కోరుతూ డీఆర్వోకు నోటీసులు జారీ చేశారు కలెక్టర్. ఇలాంటి ఘటనలు సహించబోనని హెచ్చరించారు కలెక్టర్.

# మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు

- మొదటి పేజీ తరువాయి

ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోలు హతమయ్యారు. దీంతో, మొత్తం 16 మంది మావోలు చనిపోయినట్టు పోలీసు అధికారులు తెలిపారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది గాలింపు జరుపుతున్నారు. మరిన్ని మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉండొచ్చని అధికారులు చెపుతున్నారు.

మరోవైపు ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా స్పందిస్తూ... మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు అని చెప్పారు. మన భద్రతాబలగాలకు ఇదొక గొప్ప విజయమని అన్నారు.

దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని చెప్పారు. ఒడిశా, ఛత్తీస్ గఢ్ కు చెందిన బలగాలు, సీఆర్పీఎఫ్ ఈ ఆపరేషన్ లో పాల్గొన్నాయని తెలిపారు. దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని అన్నారు.

### అమరావతిలో జీఎల్ సీ సెంటర్...

# దావోస్ లో ప్రకటించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

తగిన నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య నిర్మాణం వంటి అంశాల్లో సేవలు అందించేందుకు జీఎల్ సీ ఎంతో పేరున్న అంతర్జాతీయ, భారత సంస్థలతో కలిసి పనిచేస్తుంది. శిక్షణ, సలహాలు తదితర సేవల ద్వారా పారిశ్రామిక పోటీతత్వాన్ని పెంపొందించడంపై దృష్టిసారిస్తుంది. పెట్టుబడులను ఆకర్షించడం, ఉద్యోగాల కల్పన, ఏపీ ఆర్థికాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం, భారత్ విజన్-2047కు తోడ్పాడు అందించడం వంటి అంశాలే లక్ష్యంగా జీఎల్ సీ కార్యాచరణ ఉంటుంది" అని చంద్రబాబు తన ట్వీట్ లో వివరించారు.

# ప్రమాదం ఎట్నుంచి వస్తుందో తెలియదు... బైకర్లకు బాలయ్య సూచన

- మొదటి పేజీ తరువాయి

పెట్టుకోవాలని అన్నారు. "రోడ్డు ప్రమాదాల కారణంగా ఎంతోమంది చనిపోతుంటారు. కొన్నిసార్లు మన తప్పు ఉండకపోవచ్చు... కొన్నిసార్లు మనదే తప్పు అయ్యుండొచ్చు... ప్రమాదం ఎట్నుంచి వస్తుందో తెలియదు... కాబట్టి వాహనదారులు డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి.

ఇటీవల సోషల్ మీడియా ఫాలోయింగ్ కోసం బైకులపై స్టంట్లు చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు అనుకరిస్తున్నారు. లైకుల కోసం బైకులపై ఫీట్లు చేయడం సరికాదు. జీవితం చాలా విలువైనదన్న విషయాన్ని అందరూ గుర్తించాలి. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎక్కడా నిబంధనలు అతిక్రమించవద్దు... బాధ్యత గల పౌరులుగా నడుచుకోండి" అని బాలకృష్ణ హితవు పలికారు.

# బ్యాంక్‌కు తీసుకెళ్లి లాకర్లు ఓపెన్ చేయించారు

- మొదటి పేజీ తరువాయి

సోదాల్లో భాగంగా ఐటీ అధికారులు అడిగిన డాక్యుమెంట్లు, ఇతర రికార్డులను వారికి అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. అలాగే బ్యాంకు వివరాలు కూడా ఇచ్చామన్నారు. అలాగే అధికారులు తనను బ్యాంక్‌కు తీసుకెళ్లి లాకర్లు ఓపెన్ చేయించారని ఆమె తెలిపారు. దాంతో బ్యాంకు లాకర్లు ఓపెన్ చేసి చూపించినట్లు తేజస్విని చెప్పారు. కాగా, హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ లో ఉన్న నిర్మాత దిల్ రాజు ఇళ్లలో ఈరోజు ఉదయం నుంచి ఐటీ సోదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. దిల్‌రాజు ఇళ్లు, ఆఫీసులతో పాటు ఆయన సోదరుడు శిరీష్, కూతురు హన్షిత రెడ్డి ఇళ్లలో కూడా తనిఖీలు జరుగుతున్నాయి.

అలాగే మైత్రీ మూవీ మేకర్స్ కార్యాలయం, నిర్మాతలు నవీన్ ఎర్నేని, రవి శంకర్ నివాసాలు, మ్యాంగో మీడియా సంస్థ, సత్య రంగయ్య ఫైనాన్స్, నిర్మాత అభిషేక్ అగర్వాల్‌తో పాటు ఇతర ఫైనాన్స్ కంపెనీలలోనూ ఐటీ రైడ్స్ జరుగుతున్నాయి. ఏక కాలంలో ఎనిమిది చోట్ల 65 బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గచ్చిబౌలి, కొండాపూర్, హైటెక్ సిటీలలో సోదాలు కొనసాగుతున్నాయి.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు గుండెపోటు

- మొదటి పేజీ తరువాయి

పద్మారావు గౌడ్ అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురి అయ్యారు. పద్మారావు గౌడ్ ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని తెలపడంతో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గుండె పోటుకు గురయ్యారని తెలియడంతో బీఆర్ఎస్ నేతలు ఆయన ఇంటికి తరలి వెళ్తున్నారు. పద్మారావు గౌడ్ హెల్త్ కండిషన్‌పై బీఆర్ఎస్ అధిష్టానం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దు: జనసేన కేంద్ర కార్యాలయం

- మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ నేతలు కోరుకోవడంలో తప్పు లేదని... తమకు కూడా పవన్ ను సీఎంగా చూడాలని ఉందని వారు కౌంటర్ అటాక్ ఇచ్చారు. ఇప్పటికే ఈ అంశంపై దృష్టి సారించిన టీడీపీ హైకమాండ్ వివాదానికి ముగింపు పలికే విధంగా చర్యలు తీసుకుంది. ఈ అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడొద్దని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఇదే అంశంపై జనసేన కేంద్ర కార్యాలయం కూడా స్పందించింది. డిప్యూటీ సీఎం అంశంపై జనసేన నేతలు, కార్యకర్తలు బహిరంగంగా మాట్లాడొద్దని, సోషల్ మీడియాలో స్పందించవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికైనా ఈ వివాదానికి ముగింపు పడుతుందేమో వేచి చూడాలి.

# టర్కీలో ఘోరం: హెూటల్ లో భారీ అగ్నిప్రమాదం.. 66 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.హెూటళ్లు రద్దీగా ఉన్న సమయంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించటంతో భారీగా ప్రాణనష్టం జరిగింది.ప్రమాదం జరిగిన సమయంలో హెూటల్ రెస్టారెంట్ సెక్షన్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదంపై టర్కీ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | మన్యం | విజయనగరం | విశాఖపట్నం | అనకాపల్లి | అల్లూరి జిల్లా

# గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు

## హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

పోలీసు కార్యాలయ ఆధునీకరణకు చర్యలు చేపడతాం

రాష్ట్ర హోంశాఖామాత్యులు వంగలపూడి అనిత

ఆరు మాసాల పసిబిడ్డ పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి ఐదు మాసాల్లో శిక్షప డేటట్లుగా చర్యలు చేపట్టిన

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,ను అభినందించిన హోంశాఖామాత్యులు వంగలపూడి అనిత

-9లో



## విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11440 కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటనతో సర్వత్ర హర్షం



**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 21:** ఆర్ ఐ ఎన్ ఎల్ కు 11440 కోట్ల భారీ పునరుద్ధరణ ప్యాకేజీ ని ప్రకటించడం ద్వారా నిరాశలో ఉన్న వేలాదిమంది కార్మికులు, ఉద్యోగులకు ఉపసమనం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి, మరియు భారీ పరిశ్రమలశాఖ మంత్రి కుమారస్వామి కి బిజెపి మాజీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మంగళవారం న్యూఢిల్లీ ఉద్యోగ భవన్ లో వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు . విశాఖ ఉక్కుపై ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కి అభినందనలు తెలియజేశారు

ఈ సందర్భంగా కుమార స్వామి ని విశాఖపట్నంకు రమ్మని జీవీఎల్ ఆహ్వానించగా దానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వేలాదిమంది కార్మికుల మరియు ఉద్యోగుల జీవనోపాధి ఉత్తరాంధ్ర సెంటిమెంట్ గా నిలిచిన %=×చీూ% కార్మికులకు మరింత నమ్మకాన్నివడం తమ బాధ్యతని అందుకై తప్పనిసరిగా విశాఖ త్వరలో సందర్శిస్తానని తెలియచేసారు.

ఈనెల 30వ తేదీన తన విశాఖ పర్యటన ఖరారు చేయనున్నామని కేంద్ర మంత్రి తెలియచేసారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని తాను పార్లమెంట్లో అనేకమార్లు ప్రస్తావించిన విషయాన్ని, అలాగే మంత్రి కుమారస్వామి వైజాగ్ స్టీల్ ప్లాంట్ సందర్శన సందర్భంగా తాను ప్రస్తావించిన అంశాల్ని జీవీఎల్ కేంద్ర మంత్రికి గుర్తు చేశారు.

దీనిపై స్పందిస్తూ కుమారస్వామి ఈ ఆర్థిక ప్యాకేజీ ఆధారంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ తప్పనిసరిగా సాధిస్తామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భూనిర్వాసితులకు న్యాయం చేయాలని జీవీఎల్ కేవన్ఆర్ కోరారు.

# 2026 మార్చి నాటికి గృహ నిర్మాణాలు పూర్తి.

పిఎం జన్ మన్ పురోగతిపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్.

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్.







**పాడేరు,పెన్ పవర్ జనవరి 21.** అల్లూరి జిల్లా పాడేరు పిఎం జన్ మన్ కింద నిధుల కొరత లేదని,2026 మార్చి నెలాఖరులోగా అన్ని పివిటిజి గ్రామాలలో అర్హులైన గిరిజనులకు కేటాయించిన గృహ నిర్మాణాలను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం ఢిల్లీ భారత్ మండపం హాలులో జరిగిన పిఎం జన్ మన్ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో అమలు జరుగుతున్న పిఎం జన్ మన్ పథకం గురించి వివరించారు.జిల్లాలో పివిటిజిలకు 25,578 గృహాలు అవసరమని గుర్తించడం జరిగిందని,23,766 గృహాలు మంజూరు కాగా 226 పూర్తి చేయడం జరిగిందని మిగిలినవి ప్రగతిలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు.అదేవిదంగా నిర్మాణాలకు ఎదురవుతున్న సమస్యలు,వాటిని అధిగమించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.576 రహదారుల నిర్మాణానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని,178 ఆవాసాలకు 146 రహదారులు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అద్దె భవనాలలో ఏర్పాటు చేసిన 28 అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు మంజూరు చేయడం జరిగిందని,మరో 61 అంగన్వాడి కేంద్రాలు కొత్తగా మంజూరు జరిగిందని,వాటికి సంబంధించిన అంగన్వాడీ హెల్పర్లను నియమించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.జల జీవన్ మిషన్ కింద 1660 పివిటిజి గ్రామాలకు కొళాయి కనెక్షన్ల మంజూరు కాగా 257 గ్రామాలకు పూర్తి స్థాయిలో తాగు నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 59 మాలి పర్పోజ్ కేంద్రాలు మంజూరు కాగా 57 కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని, అందులో 27 కేంద్రాల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. జిల్లాలో 16 విడివికే లలో 800 మంది సభ్యులు ఉన్నారని,వారంతా విడివికే ఉత్పత్తులను తయారు చేసి విడివికే కేంద్రాల ద్వారా అమ్మకాలు జరుపుతూ స్వయం సమృద్ధి సాధిస్తున్నారని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో పాడేరు,రంపచోడవరం, చింతూరు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్,కట్టా సింహాచలం,అపూర్వ భరత్, హౌసింగ్ పిడి ఎ.బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలు,బస్సుల్లో చెత్త డబ్బాలు ఏర్పాటు







- ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దు దాం
- అధికారులకు, ప్రజలకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్
- ఆటోలు, బస్సుల్లో చెత్త డబ్బాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచన

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్టణం, జనవరి 21** :ఎన్నో అనర్థాలకు దారితీసే ప్లాస్టిక్ వినియోగా నికి అందరూ దూరంగా ఉండాలని, విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదామని అధికారులు, ప్రజలు పరస్పర సహకారంతో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపుని చ్చారు. ప్లాస్టిక్ మహమ్మారి వల్ల కలిగే దుష్ప్ర యోజనాలను గుర్తించాలని, దానికి దూరంగా ఉంటే కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయ వస్తు వల వినియోగంపై దృష్టి సారించాలని సూచిం చారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధం, ఇతర కార్యాచరణపై జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, డీసీపీ అజిత, ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళ వారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టేందుకు పాటించాల్సిన పద్ధతులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.


45 రోజుల కార్యాచరణలో భాగంగా ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. రైల్వే స్టేషన్, బస్టాం డు, పెద్దపెద్ద షాపింగ్ కాంప్లెక్సులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, మద్యం దుకాణాలు, పర్యాటక ప్రాంతాలు తది తర చోట్ల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల విని యోగాన్ని నిషేధించాలని,సంబంధిత సర్క్యుల ర్లను కింది స్థాయి కార్యాలయాలకు పంపించా లని జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా అంకిత భావంతో అం దరూ వ్యవహరించాలని సూచించారు. ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించాలని, ప్లాస్టిక్ వస్తు వుల వినియోగానికి దూరంగా ఉండాలని, ప్ర త్యామ్నాయ వస్తువుల వినియోగంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఆలయాల్లో, ఆలయ పరిసరాల్లో, పాఠశాలలు,మద్యం దుకా ణాలు, సమీప ప్రాంతాల్లో ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా, విక్రయించకుండా అధికా రులు పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆ టోలు, బస్సుల్లో చెత్త డబ్బాలు ఏర్పాటు చేసు కనేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధి కారులను కలెక్టర్ ఆదేశించారు. విశాఖ డెయిరీ ఉత్పత్తుల ద్వారా విక్రయించే కవర్లను వినియో గదార్ల నుంచి మళ్లీ తిరిగి సేకరించాలని డెయిరీ అధికారులకు చెప్పారు.అవగాహన ద్వారా మా ర్పు తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని, అప్పటి కీ మార్పు రాకపోతే జరిమానాలు వేయాలని, కేసులు పెట్టాలని సంబంధిత అధికారులను కలె క్టర్ ఆదేశించారు.జీవీఎంసీ కమిషనర్ పి. సంప త్ కుమార్, డీసీపీ అజిత, జీవీఎంసీ సీఎం వో సురేశ్, జోనల్ కమిషనర్, నేవీ, పోలీసు, పరిశ్ర మలు, విద్యాశాఖ, ఇతర వివిధ శాఖల అధికా రులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కలెక్టర్ పేరుతో ఫేక్ అకౌంట్.

స్పందించి నష్టపోకండి.

జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్.








**పాడేరు, పెన్ పవర్ జనవరి 21** జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేరుతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు చెందిన మోసగాళ్లు ఒక ఫేక్ ఖాతాను సృష్టించినట్లు అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ౦9779748339144 నంబర్తో సృష్టించిన ఖాతా పూర్తిగా మోసపూరితమైనదని, ఆ నంబర్ ద్వారా డబ్బులు అడగటం లాంటి మోసపూరక చర్యలు జరుగుతున్నాయని, ఎవరికి ఎటువంటి నగదు బదిలీ చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆ నంబర్ నుండి వచ్చిన కాల్స్ కు, మెసేజ్ లకు ఎవరూ స్పందించరాదని,స్పందించి నష్టపోవద్దని కలెక్టర్ సూచించారు. అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఆ నెంబర్లకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# రిసోర్స్ పర్సన్స్ గా ఉపాధి అవకాశాలు



● సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్



**పాడేరు,పెన్ పవర్ జనవరి 21.**అల్లూరి జిల్లా పాడేరు పిఎం ఫార్మలైజేషన్అఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ (పిఎంఎఫ్ఎంఇ) ని సమర్ధవంతంగా అమలు చేయటానికి మండల స్థాయిలో రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ ఒక ప్రకటనలో తెలిపారు.2024 నవంబర్ ఒకటి నాటికి 21 నుండి 30 సంవత్సరాల వయసు కలిగి, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత పొంది కంప్యుటర్,ఇంటర్నెట్ లో ప్రావీణ్యం ఉన్న ప్రయాణాలకు ఆసక్తి ఉంది స్వంత స్మార్ట్ ఫోన్ కలిగిన ఆసక్తి గల స్త్రీ, పురుష, ట్రాన్స్ జండర్ అభ్యర్ధులు ఆయా మండల0లో ఉన్న వెలుగు కార్యాలయంలో ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జేసి సూచించారు. ఐతే ఫుడ్ ప్రాసెసింగ్,సహజ వనరుల అభివృద్ధి రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఎంపికైన అభ్యర్ధులు ఫుడ్ ప్రాసెసింగ్ వ్యవస్థాపకులను (పిఎంఎఫ్ఎంఇ) పధకంలో చేరేవిధంగా ప్రోత్సహించాల్సి ఉంటుందన్నారు.డిపిఆర్ తయారుచేయటం,బ్యాంకు రుణాలు మంజూరు చేయడం, ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ ఉద్యోగ్ ఆధార,జిఎస్టి,ఆహార ప్రమాణాలతో సహా రిజిస్ట్రేషన్,లైసెన్సులు పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

## మెడికల్ కళాశాలలో ఆదివాసులకు ఉద్యోగాలు దక్కేనా..????

● ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.



**పాడేరు, పెన్ పవర్ జనవరి 21.**అల్లూరి జిల్లా పాడేరు మెడికల్ కళాశాలలో ఆదివాసులకు ఉద్యోగాలు వచ్చేనా అనే ప్రశ్న గాని కనిపిస్తుందని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల అల్లూరి జిల్లా పాడేరు మెడికల్ కళాశాలలో 244 పోస్టులకు గాని నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసినదే. అయితే జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేయడంతో, ఇప్పుడు ఆదివాసి ప్రాంతంలో జరుగుతున్న రిక్రూట్మెంట్లో ఆదివాసులకు ఎటువంటి ఉపాధి అవకాశాలు ఉద్యోగ అవకాశాలు పూర్తిగా లేకపోవడం,ఆదివాసి ఉద్యోగాలకు ఎలాంటి ప్రమోషన్లు ఇవ్వకపోవడం, ఉన్నత చదువులు చదివి ఉన్న నిరుద్యోగ యువత ఏ ఉపాధి అవకాశాలు లేక మైదాన ప్రాంతంలో యువత అంతా కంపెనీలకు ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొన్న పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితుల్లో మెడికల్ కళాశాల నోటిఫికేషన్లు వేలాదిమంది నిరుద్యోగులు అప్లై చేయటం జరిగింది. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే ఆదివాసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు దొరికే పరిస్థితి లేనట్టే కనిపిస్తుంది. అందుకాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి అరకులోఎన్నికల్లో ఇచ్చిన ఆమీల్లో భాగంగా జీవో నెంబర్ 3 కి బదులుగా ఆల్టర్నేటివ్ జీవో తీసుకువచ్చి ఆదివాసులకు వందకు 100% ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు వందకు వంద శాతం కేటాయించాలని మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఆదివాసులతోనే భర్తీ చేయాలని,ఆదివాసి నిరుద్యోగుల వలసల లను నివారించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య నాయకులు కుంబిడి చిరంజీవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కురుపాం లో డయేరియా విజృంభణ...







● కలుషిత నీటి వలనే అంటున్న అధికారులు..
● పలు విధుల్లో డయేరియా లక్షణాలు తో భాదితులు..
● సమస్య వచ్చినప్పుడే స్పందిస్తున్న సంబంధిత అధికారులు..
● కేసులు అదుపులో ఉన్నట్లు చెప్పుకుంటున్న వైద్య అరోగ్య శాఖ...

**కురుపాం ,పెన్ పవర్, జనవరి-21,**కురుపాం మేజర్ పంచాయతీ లోని గత మూడు రోజులుగా డయేరియా విజృంబించింది..ఇప్పటికే మండల కేంద్రం పరిధిలో ఉన్న శివ్వాల వీధి, గాంధీ నగర్, శోభలతా దేవి కాలనీ, మెయిన్ రోడ్డు లలో పలువురు డయేరియా లక్షణాలు తో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.మరి కొంత మంది స్థానిక సామాజిక కేంద్రానికి చికిత్స కోసం ఆశ్రయిస్తున్నారు.గత మూడు రోజులుగా పదుల సంఖ్యలో డయేరియా విజృంభణ కారణంగా మంచం పట్టినట్లు తెలుస్తోంది.

**కలుషిత నీరా...లేక పేరుకు పోయిన అపారిశు ధ్యమా.....?**

:కురుపాం మేజర్ పంచాయతీ లో ఉన్న ప్రజలకు 40 సంత్సరాల క్రిందట నిర్మాణం చేపట్టిన ఓటరు ట్యాంకు ద్వారానే మేజరు పంచాయతి పరిధిలో ఉన్న సుమారు 12 వీధులకు త్రాగు నీరు సరఫరా చేస్తున్నారు. క్లోరినేషన్ ఎప్పుడు చేస్తున్నారో తెలియని పరిస్థితి ఉండగా, దశాబ్దాల క్రితం నుండి నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లు పూర్తిగా మరమత్తులు గురై కాలువ నీరు, మరుగు దొడ్లు నీరు కలుషితం కావటం వలన, తీవ్రమైన అపారిశుధ్యం వలన డయేరియా విజృంభణ జరిగిందనీ స్థానికులు చెబుతున్నారు.

**సమస్య వచ్చినప్పుడే స్పందిస్తే ఎలా...?**

కురుపాం లో డయేరియా కేసులు నమోదై మూడు రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు, వైద్య అరోగ్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం ఘోరం కాగా...ఒక్క సారి గా కేసులు ఎక్కువ కావటం తో వెంట వెంట నే త్రాగునీటి ట్యాంకు క్లోరినేషన్ పనులు, పారిశుధ్యం పనులు చేపట్టడం తో పంచాయతీ ప్రజలు అధికారు లారా ... సమస్య వచ్చినప్పుడే స్పందిస్తారా అని ప్రశ్నస్తున్నారు.

అదుపులోనే అతిసారం
జిల్లా వైద్యాదికారి
డాక్టర్ భాస్కరరావు

కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నకు గతవారం రోజులు గా వరుస గా అతిసార వ్యాది లక్షణాలు గల కేసులు నమోదు తెలుసుకునీ మంగళవారం సామాజిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించీ 23 కేసుల కేసు షీట్లు జిల్లా వైద్య శాఖాదికారి డాక్టర్ భాస్కరరావు పరిశీలించారు..సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి ,డాక్టర్ సునీల్ తో మాట్లాడుతూ కేసుల వ్యాది తీవ్రత అడిగి తెలుసుకున్నారు.

కేసులు అదుపు లో ఉన్నప్పటికీ ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని ,కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ,వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని ,పరిశరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోజు వారి ఇంటింటికి సర్వే , వైద్య శిభిరాలు నిర్వహణ ,ప్రజలకు అవగాహన పెంచటం పై రావాడ రామభద్రపురం డాక్టర్ శంకర్రావు కు ఆదేశించారు .గాంధీ నగర్ లో నిర్వహిస్తున్న వైద్య శిభిరాన్ని ఎంపీడీవో జె .ఉమామహేశ్వరి , జిల్లా అదనపు వైద్య అదికారి డాక్టర్ వినోద్, ఎపిడమిక్ సెల్ డాక్టర్ శ్రీధర్ లతో కలిసి పరిశీలించారు .







# మర్యాద పూర్వక కలయిక...

● గిరిజన సంక్షేమాల సమస్య ల పరిష్కారం కు కృషి చేయాలని వినతి...



**కురుపాం /పార్వతిపురం, పెన్ పవర్, జనవరి - 21,** ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైబల్ రైట్స్ ఫోరం (టి. ఆర్.ఎఫ్ )నాయకులు.
ఇటీవల కాలంలో పార్వతిపుర మన్యం జిల్లా పార్వతీపురం ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణవేణి ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆదివాసి నాయకులు. గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు, విద్యార్థి మరణాలు పరిష్కారం పై దృష్టి పెట్టానని కోరారు.
ఈ కార్యక్రమంలో ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బా లోవరాజు, జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణ,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పల్ల సురేష్,ఆదివాసి జేఏసీ నాయకులు దుక్క.సీతారాం,గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరిక చంద్ర శేఖర్ శుభాకాంక్షలు తెలిపారు.

# వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి







**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్ ,జనవరి 21:** వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా రవాణా శాఖాధికారి టి.దుర్గా ప్రసాద్ రెడ్డి అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలు 2025లో భాగంగా జిల్లాలో జరుగుతున్న ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహనా కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ప్రజా రవాణా శాఖ కార్యాలయంలో వేదాంత జూనియర్ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ యస్.యల్. నాయుడు, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ల అధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు, వాహనం వెనక కూర్చున్న వారు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. లేని పక్షంలో జరిమానాతో పాటు మూడు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ క్యాన్సిల్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ విధివిధానాలు, హెల్మెట్ ధరించకపోతే కలిగే నష్టాలపై అవగాహనా కల్పించారు.
జిల్లా ప్రజా రవాణాధికారి యం.శశి కుమార్ మాట్లాడుతూ మైనార్టీ తీరకుండానే తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇస్తున్నారని, వారు కనీసం హెల్మెట్ పెట్టుకోకుండా బండి స్పీడ్ గా నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరుకు మించి ప్రయాణించకూడదని అన్నారు. మద్యం సేవించి వాహనములు నడపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్ వలన జరిగే నష్టాలను తెలియజేశారు. వాహనాలపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే భారీగా అపరాద రుసుము చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. పరిమితికి మించి అధిక ప్రయాణికులతో వాహనము నడపరాదని, స్కూల్ పిల్లలు తీసుకు వెళ్ళే బస్సులు,ఆటో డ్రైవర్స్ అధికంగా పిల్లలను వాహనంలో ఎక్కించరాదని తెలిపారు.
ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు రహదారి భద్రతకు సంబంధించి క్విజ్ పోటీ ని నిర్వహించి విజేతలకు బహుమతులు యివ్వడం జరిగింది. అనంతరం విద్యార్థులతో రోడ్ సేఫ్టీ ర్యాలీ ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రజా రవాణాదికారి జి.సత్యనారాయణ,యన్. రమేష్ కుమార్,ఏ.వర ప్రసాద్, బి. కాశీరామ్ నాయక్, రవాణా శాఖ సిబ్బంది, వేదాంత వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు సుమారు 110 మంది పాల్గొన్నారు.

## మరమ్మత్తుకు గురైన సుంకరమెట్టు కటికి రహదారి.



**అరకులో పెన్ పవర్ 21**:మండలంలో సుంకరమెట్ట కటిక వాటర్ ఫాల్స్ వరకు వేసిన తారు రోడ్డు రెండు సంవత్సరాలు పూర్తి కాకుండా మరమత్తులకు గురైంది. రోడ్డును మరమత్తులు చేయాలని.ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు గెమ్మెల చిన్న బాబు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ
సుంకర మెట్ట నుండి కటికి వాటర్ ఫాల్స్ వరకు నిర్మాణం చేసిన రోడ్డు పనుల్లో గుత్తేదారులు పనుల్లో నాణ్యత లోపించడంతొ కొన్ని రోజులకె రోడ్డు మరమత్తులకు గురైందని. గతంలో ఇదే సమస్య పై మండల సర్వసభ సమావేశానికి ఈ రోడ్డు మరమత్తులు చేసి రోడ్డు సమస్య పరిష్కారం చేయాలని పిర్యాదు చేసిన అధికారుల నుండి కాని ప్రభుత్వం నుండి కాని ఎటువంటి స్పందన లేదని నిత్యం పర్యటకులతో రద్దీగా ఉండే రోడ్డు మరమత్తులకు గురవడంతొ పర్యాటకులతొ పాటు చుట్టూ ప్రక్కల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి సుంకర మెట్ట నుండి కటికి వాటర్ ఫాల్స్ వరకు మరమత్తులకు గురైన రోడ్డును మరమత్తులు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పెసా కార్యదర్శి సాయి అధ్యక్షులు దేవరాజు గ్రామస్తులు పి. నర్సు కే. రాజుతదితరులు పాల్గొన్నారు..

# రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరం.



జాతీయ రహదారి భద్రత మాసో స్థావలు కార్యక్రమం.






**పాడేరు,పెన్ పవర్ జనవరి 21.**అల్లూరి జిల్లా పాడేరు.ఐ.టి.డి.ఎ పక్కన దేవాలయం హాల్ లో ఆటో మరియు జీపు డ్రైవర్లు కు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున డ్రైవర్లు పాల్గోని విజయవంతం చేసినందుకు జిల్లా రవాణా అధికారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ లీలాప్రసాద్ జిల్లా రవాణా అధికారి,కోడి వాసు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, డి.వెంకటరావు కంటి స్పెషలిస్ట్ మరియు ఇతర ఆరోగ్య శాఖ, రవాణా శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోండి.

- సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్.



**పాడేరు,పెన్ పవర్ జనవరి 21.** అల్లూరి జిల్లా పాడేరు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ డా.ఎం.జే అభిషేక్ గౌడ రైతులకు విజ్ఞప్తి చేసారు.మంగళవారం జాయింట్ కలెక్టర్ చాంబర్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఉచిత పశు ఆరోగ్య శిభిరాలు గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ నెల 20.వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ పశు వైద్య శిభిరాలు జిల్లా వ్యాప్తంగా 441 కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.పశు వైద్య శిభిరాలలో పశువలకు అవసరమైన చికిత్సలతో పాటు,గర్భాకోష వ్యాధులకు చికిత్సలు,వ్యాధి నిరోధక టీకాలు,నట్టల నివారణ మందులు పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా అందిస్తారని జాయింట్ కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా గ్రామాలలో శాస్త్రీయ యాజమాయంపై అవగాహనా సదస్సులు నిర్వహించాలని ఆ శాఖ ఉప సంచాలకులకు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిడి.డా.నరసింహులు, వెటర్నరీ వైద్యులు డా.సృజన, డా.రాజీవ్ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

# లింగవరం దామనపల్లి గ్రామాలలో పశు వైద్య శిబిరాలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 20**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీలో లింగవరం మరియు దామనపల్లి గ్రామాలలో పశు వైద్యులు డాక్టర్ యు. రాజశేఖర్ పర్యవేక్షణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి పశు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా 38 అనారోగ్య పశు వులకు వైద్యం చేయటం జరిగింది. గర్భశోక వ్యాధులకు నివారణకు మందులు మరియు 172 పెద్ద పశువులకు,56 పేయ్యలకు, 20086 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు రాజశేఖర్, స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ మాట్లాడుతూ జనవరి 20 తేదీ నుండి 31వ తేదీ వరకు అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

- జనసేనాని సూర్యచంద్ర



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 21) :**జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసైనికులు పని చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం నర్సీపట్నం కృష్ణాపేలస్ లో నియోజకవర్గంలోని నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం నాలుగు మండలాల జనసైనికులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రాభివృద్ధి కోసం శ్రమిస్తున్న అంశాలను ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. పార్టీని గ్రామ గ్రామాల్లో బలోపేతం చేయడమే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని చెప్పారు. టీడీపీ, జనపిన కూటమిలో భాగంగా టీడీపీ శ్రేణులతో కలిసి మెలసి ఉండి స్నేహపూర్వక వాతావరణం కలిగేలా ఉండాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే విధంగా జన సైనికులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారులను కలిసి పరిష్కార మార్గం చూపాలని అన్నారు. పార్టీని గ్రామాల్లో మరింత బలోపేతం అయ్యేలా అందరూ శ్రమించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లాడ సురేశ్, నమ్మి రమణరాజు, ఎస్సీసెల్ అధ్యక్షులు కోనా నారాయణరావు, వాసం వెంకటేష్, ప్రగడ కృష్ణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నెలాదుల ప్రసాద్బాబు, యడ్ల శివ, శివలంక సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నాలుగు మండలాల జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాముగడ్డ గ్రామాన్ని సందర్శించిన జనసేన నాయకులు గొర్లె వీరవెంకట్, ఉల్లి సీతారాం







**మృతి చెందిన పిల్లల కుటుంబాలకు పరామర్శ**

**స్టాప్ రిపోర్టర్,గూడెం కొత్తవీధి/ చింతపల్లి,పెన్ పవర్,జనవరి 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం వాముగడ్డ కొత్తూరు గ్రామంలో గత పది రోజుల వ్యవధిలో వరుసగా ముగ్గురు పసిపిల్లలు ప్రాణాలు కోల్పోవడం తెలిసిన విషయమే.అనారోగ్య కారణంగా ఒకరు ఊరిలోనే మరణించగా మరో ఇద్దరు పిల్లలు విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మరణించారు.విషయం తెలుసుకున్న జనసేన నాయకులు జనసేన పార్టీ అరుకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం వాముగడ్డ గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాలకు పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చి మరణాలకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కచ్చితంగా వాముగడ్డ గ్రామానికి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వాముగడ్డ గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల ప్రజలకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించేలాగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు,కిముడు కృష్ణమూర్తి.జనసేన పార్టీ నాయకులు సూర్ల వీరేంద్ర. గాజుల.శ్రీను,కొర్ర కృష్ణ, పొట్టుకూరి జయరాజ్,గూడెం కొత్తవీధి మండల నాయకులు సోషల్ మీడియా ఇంచార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్(సిద్దు) సీనియర్ నాయకులు, కూడా మధు,యూత్ అధ్యక్షులు పాంగి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ దానప్పతల్లి అమ్మవారి ఘనంగా తీర్థ మహొత్సవం





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం జనవరి 21 :**జీ.వీ.ఎం.సీ 87 వార్డు పరిధిలో గల వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీ దుగప వానిపాలెం గ్రామంలో వెలి సి ఉన్న శ్రీ శ్రీ శ్రీ దానపతల్లి అమ్మవార తీర్థ మ హెూత్సవం ఘనంగా నిర్వహించారు అనంత రం ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి నగల తో అలంకరించారు మరియు దుగ్గపు వానిపా లెం కాశీ పాలెం యూత్ సభ్యులు అమ్మవారికి భారీ పూల తో అలంకరణ చేశారు అనంతరం కమి టీ సభ్యులు, వడ్లపూడి ఆర్ఎస్ కాలనీలో ఉన్న గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నా రు ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యం లో జరిపించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దుగ్గపు వెం కట అప్పారావు, ప్రగడ అప్పల నరసింహులు, ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద దుగ్గపు దాన ప్పలు, పిన్నింటి సంతోష్,సరళన రమణ, అప్పి ని సన్యాసిరావు, సరళ దానయ్య,దాకా గోవిం దా ,దుగ్గపు నరసింహమూర్తి, దుగ్గపు నర్సింగ్ రావు, బొడ్డ అప్పల సత్యం,పూడి గోపీనాథ్, నొక్కుల శంకర్,నొక్కుల మురళి,మల్ల సూరి బాబు, ప్రకాష్, అప్పిని శ్రీనివాస్,డివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార సంఘాలు ఆర్ధికంగా అభివృద్ధి చెందటమే కూటమి ప్రభుత్వ ప్రభుత్వ లక్ష్యం...

- మత్స్య సహకార సంఘాలకు శత శాతం సబ్సిడీ పై చేప పిల్లల పంపిణి...
- పంపిణి లో కురుపాం టిడిపి కన్వీనర్ కొండయ్య, నాయకులు...





**కురుపాం : పెన్ పవర్, జనవరి-21.**ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు మంగళవారం గిరిజన ఉప ప్రణాళిక నిధులు తో కురుపాం మండలంలోని కస్పాగధబవలస, గుంజరాడ, చెప్పగొత్తిలి, కాకి తాడ, ఉదయపురం, బియ్యాల వలస, మత్స్యకార సహకార సంఘాలకు చెందిన సభ్యులకు చేప పిల్లలను శత శాతం సబ్సిడీ పై మత్స్యకార శాఖ అధికారులు పంపిణి చేపట్టి వివిధ రకాల కు చెందిన చేప పిల్లల ను చెరువుల్లో విడిచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, మత్స్య శాఖ అధికారులు మన్యం జిల్లా అధికారి వేముల తిరుపతయ్య, సహాయ అధికారి కె. ఇంద్రజ, టీడిపి మాజీ ఎంపిపి రమణ మూర్తి, మాజీ ఏ ఎం సి చైర్మన్ రంజిత్, నాయకులు కర్రి శ్రీనివాసరావు, బలగ రామ కృష్ణ, ఆకుల రమేష్, జన సేనా నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు వెంటనే చింతపల్లి ఏరియా హాస్పిటల్ లో (హెచ్. డి. ఎస్.) కమిటీ ఏర్పాటు చేయాలి.



**అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్**

**స్టాఫ్ రిపోర్టర్,గూడెం కొత్తవీధి/ చింతపల్లి,పెన్ పవర్,జనవరి 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ఏరియా హాస్పిటల్ కు మంగళవారం జనసేన నాయకులు అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లె వీర వెంకట్, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సీతారాం సందర్శించి హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ప్రభావతిని కలిసి హాస్పటల్లో ఉన్న సమస్యలు ఇతర విషయాల మీద అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ డాక్టర్ ప్రభావతి పలు సమస్యలను వివరించడం జరిగింది.ఈ కూటమి ప్రభుత్వంలో నిధులు పుష్కలంగా మా హాస్పటల్ కి ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోవడం కుదరటం లేదని దాదాపు 5 లక్షల రూపాయల వరకు ఉన్నాయని వాటిని డెవలప్మెంట్ కొరకు అలాగే టెస్టులకు, సంబంధించి ఎక్విప్మెంట్, అలాగే ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటివి హాస్పటల్లో అనేక అవసరాలకు వినియోగించుకోవడానికి డబ్బులు పుష్కలంగా ఉన్నప్పటికీ హాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ ఏర్పడకపోవడం వల్ల వాటిని వినియోగించుకోలేకపోతున్నామని హాస్పటల్లో అనేక ఇబ్బందులు ఉన్న ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నామని,దానివల్ల రోగులకు అలాగే హాస్పటల్ సిబ్బందికి ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయని ఈ కమిటీకి చైర్మన్ గా ఎమ్మెల్యే ఉండటం వల్ల ఈ కమిటీ ఏర్పాటు చేయవలసిన బాధ్యత ఎమ్మెల్యే మీద ఉంది అని సూపర్డెంట్ వివరించినట్లు జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈ కమిటీ ఏర్పాటు కోసం ఎన్నోసార్లు ఎమ్మెల్యే దృష్టికి పెట్టిన స్వయంగా కలిసి చెప్పినప్పటికీ స్పందించలేదని కమిటీ ఏర్పాటు అవ్వకపోతే హాస్పిటల్ డెవలప్మెంట్ కి సంబంధించిన నిధులు నిరుపయోగంగా ఉంటాయని ఎటువంటి డెవలప్మెంట్ చేసే విషయంలో ఉపయోగించుకునే అవకాశం ఉండదని కాబట్టి వెంటనే ఎమ్మెల్యే హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని చింతపల్లి ఏరియా హాస్పిటల్ చైర్మన్ గా పూర్తిగా బాధ్యత తీసుకున్నట్లయితే సిబ్బంది కొరత కూడా తీరుతుంది అని తెలిపారు.ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేయడం వల్ల హాస్పటల్ కి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోగులకు మెరుగైన రక్త పరీక్షలు చేసే యంత్రాలను కూడా కొనడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే ఎమ్మెల్యే స్పందించి హాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీని ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# గీతంలో ఎక్స్‌లెన్స్‌మీట్ 2025






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 21 :**వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా, సాంస్కృ తిక నైపుణ్యాలను వెలికి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ ము డు రోజుల పాటు నిర్వహించే గీతం ఎక్స్‌లెన్స్ మీట్ (జెమ్) 2025ను ఈ ఏడాది జనవరి 29,30,31 తేదీలలో నిర్వహిస్తున్నట్లు బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపా రు. మంగళవారం తేది జనవరి 21 న జెమ్ –20 25 ఆహ్వానం కమిటితో కలిసి ఆయన విలేకరు ల సమావేశంలో జెమ్ వివరాలను వెల్లడిరచా రు.జెమ్ కన్వీనర్ డాక్టర్ బి.కృష్ణకుమారి వివరా లను తెలియ జేస్తూ గత 30 సవత్సరాలుగా "జెమ్"ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తూ వస్తు న్నామని ఎందరో విద్యార్థుల ప్రతిభకు వేధికగా జెమ్ నిలిచిందన్నారు. ఈ ఏడాది "సామర్థ్య" పేరిట నిర్వహిస్తున్న జెమ్%–%25 యువజనోత్స వాన్ని "భవిష్య యువతను నాయకత్వ లక్షణా లతో బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా వివిధ కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. మానవ వనరుల ప్రాధాన్యతను, సంస్థల నిర్వహణలో హ్యూమన్ రిసోర్స్ మేనేజర్‌ల ప్రాధాన్యతను తెలిపే విధంగా 29వ తేదీన ఛీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్స్ సమ్మేళనాన్ని నిర్వ హిస్తున్నామని వెల్లడిరచారు. దీనికి ప్రముఖ కార్పొరేట్ సంస్థల నిపుణులు హాజరై యువ తకు దిశానిర్దేశ్యం చేస్తారని పేర్కొన్నారు. 30,31 తేదీలలో విద్యార్థులకు వాణిజ్య అంశాలపై వర్క్‌షాప్‌లు, సమకాలీన కార్పొరేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళపై చర్చలను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. పూర్తిగా విద్యార్థులు భాగ స్వామ్యులు అయ్యే విధంగా వాణిజ్యరం గంలో విభాగాలు ఏవిధంగా పనిచేస్తాయో అదే విధం గా జెమ్%–%25 నిర్వహణలో విద్యార్థులు ఛీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్, సెక్రెటరి, ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, ఛీఫ్ ఫైనా న్స ఆఫీసర్, క్రియేటివ్ డైరక్టర్, కల్చరల్ డైరక్టర్, స్పోర్ట్సు డైరక్టర్, మీడియా డైరక్టర్ హోదాలో అనుభవ పూర్వకంగా తెలుసుకునేందుకు పని చేస్తారని పేర్కొన్నారు. వాణిజ్య విద్యను అభ్య సించే విద్యార్థులకు నిర్వహణ సామర్థ్యం పెంచ డానికి జెమ్%–%25 వేధికగా ఉపయోగపడుతుంద న్నారు.జెమ్%–%25 ఛీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న ఎస్.మిశ్ర మాట్లాడుతూ యువ జనోత్సవంలో భాగంగా విద్యార్థులలో మేనేజ్ మెంట్ నైపుణ్యాలను వెలికి తీసే విధంగా వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెమ్%–%25 కో సిఇఓ కె.చెర్రి హేడ్‌స క్రికెట్, బ్యాడ్మింటన్, త్రో బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడిరచారు. విజే తలకు నగదు బహుమతులను, సర్టిఫికేట్‌ల ను అందజేస్తామన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ఫ్యాషన్‌షో, రాక్‌బాండ్, సాంస్కృతిక ప్రదర్శన లు ఉంటాయని తెలియజేశారు.విలేకర్ల సమావే శంలో కార్యక్రమంలో జెమ్%–%25 నిర్వాహక కమి టి బృంద సభ్యులు పాల్గొన్నారు.

## 3 కోట్ల 50 లక్షల నిధులతో బీ టీ రోడ్ మంజూరు



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 21:** మండలంలోనిమారుమూల చిట్టింపాడు పంచాయితీ గ్రామమైన గోపవరం నుంచి లింగాపురం గ్రామానికి ఎన్నో ఏళ్ల తరబడి కనీసం రోడ్డు కూడా లేని గ్రామంగా ఉండిపోయింది. ఈ విషయాన్ని గిడ్డి ఈశ్వరి దృష్టికి పలుమార్లు తీసుకొని వెళ్లడంతో స్పందించిన
పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి గారి చొరవతో లింగాపురం గ్రామస్తులకు ఆ కల నెరవేరబోతుంది.ఈరోజు లింగాపురం గ్రామస్తులతో
మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ...
కూటమి ప్రభుత్వంలో నరేంద్ర మోడీ, నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలకు డోలుమోతలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే కూటమి నాయకుల లక్ష్యమని
అలాగే రోడ్డు లేని ప్రతి గ్రామానికి రోడ్డు వచ్చేలా చేయడమే కూటమి నాయకుల లక్ష్యమని ఆయన అన్నారు
ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి
మాజీ సర్పంచ్ పాడి ధారబాబు.
చిట్టెంపాడు బూత్ ఇంచార్జ్ వార కొండలరావు. రిమల జగన్. పాడి వెంకటేష్. గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు

## జిల్లా బిజెపిఅధ్యక్షురాలుకి మండల నేతలు సన్మానం



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి నూతన అధ్యక్షురాలుగా నియమితులైన మఠం శాంత కుమారిని మంగళవారం మండల బిజెపి నేతలు ప్రత్యేకంగా సన్మానించారు. శాంత కుమారి ఆధ్వర్యంలో జిల్లాలో బిజెపి మరింత బలపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు బీజేపీ నూతన అధ్యక్షుడు సంపరి శివకుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం,యువ నాయకుడు ఎన్.దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను వేడుకలా నిర్వహిద్దాం





- **భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**
- **యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అంది స్తాం జిల్లా కలెక్టర్**

**భీమిలి, పెన్ పవర్, జనవరి 21 :** భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని ఎ మ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళ వారం హైస్కూల్లో జరిగిన సన్నాహక సమావే శంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వం దేళ్లు పూర్తి చేసుకున్న హైస్కూళ్లు అరుదుగా ఉంటాయని, వాటి సరసన భీమిలి హైస్కూల్ చేరడం గర్వకారణమని పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాలను ఆశీర్వదిస్తూ, సావనీర్ కోసం ప్రధా ని నరేంద్ర మోదీ ప్రత్యేక సందేశం పంపారని వెల్లడించారు. ఫిబ్రవరి 1, 2 తేదీల్లో రెండు రోజు ల పాటు జరగబోయే ఈ కార్యక్రమానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించనున్నామని తెలిపారు. సమయా భావాన్ని దృష్టిలో ఉంచుకుని హైస్కూల్ సుంద రీకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు, పూర్వ విద్యార్థుల సంఘానికి సూచించారు. హైస్కూల్ లో టాయ్ లెట్లు, తరగ తి గదులు, అసంపూర్తి భవనాల నిర్మాణం తది తర పనులకయ్యే నిధులను సమకూర్చడానికి తన మిత్రులు ముందుకు వచ్చారని,
ఉత్సవాల సమయంలో ఆ పనులకు శంకుస్థాపన చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘా న్ని విస్తృతం చేయడం ద్వారా అనేక అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తెలిపారు.తాను విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు శ్రీకారం చుట్టిన ఆం ధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం డేటా బేస్ లో ప్రస్తుతం 2 లక్షల మంది వివరాలు ఉన్నాయన్నారు. అనుకున్న సమయానికి పై లాన్ సహా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని కోరారు.
యంత్రాంగం తరపున పూర్తి సహకారం అంది స్తాం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున పూర్తి సహా య సహకారాలు అందించి శతాబ్ది ఉత్సవాల ను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక అధికారులంతా పూర్తి సహకారం అందిం చాలని ఈ సందర్భంగా సూచించారు. పచ్చద నం పెంపుదలకు, పరిసరాల శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సుందరీకరణ చేపట్టాలని, వచ్చే పది రోజుల్లో స్కూల్ రూపరేఖలు మారి పోవాలని అక్కడి అధికారులకు నిర్దేశించారు. భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ గురించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవ తీసుకొని తనతో చర్చిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందరూ సమన్వ యంతో వ్యవహరించాలని, భీమిలి గర్వపడేలా ఏర్పాట్లు చేయాలని, విద్యా సంబంధిత ఫలితా లు మరిన్ని వచ్చేలా కృషి చేయాలని సూచిం చారు. పూర్తి స్థాయి సన్నద్ధతా ఏర్పాట్లపై కలెక్ట రేట్లో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని పేర్కొ న్నారు. కార్యక్రమంలో భాగంగా భీమిలి హైస్కూ ల్ శతాబ్ది ఉత్సవాల లోగోను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. ప్రేమ్ కుమార్, జో నల్ కమిషనర్ ప్రేమ ప్రసన్నవాణి, పూర్వ విద్యా ర్థుల సంఘం ప్రతినిధులు గాడు అప్పలనాయు డు, పార్వతీశం, షణ్ముఖరావు, లక్ష్మణరావు, పి.శ్రీనివాస్, బసవ కృష్ణమూర్తి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కార్పొరేటర్ అప్పలకొండ, గంటా నూకరాజు పాల్గొన్నారు.





## పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జగదీశ్వరి....








**గుమ్మలక్ష్మీపురం 21, పెన్ పవర్ :**పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక.జగదీశ్వరి పాతపట్నం శ్రీశ్రీశ్రీ నీలమణిదుర్గ అమ్మవారిని కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానం పలికారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.
అలాగే పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలను చర్చించారు.
ఆమె వెంట మండల టిడిపి కన్వీనర్ పాడి.సుదర్శనరావు, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల.నరేష్, మండల కాపు సంఘం అధ్యక్షులు కొనిస.మన్మధరావు, ఎస్ఎంసి చైర్మన్ సొంటేన.రాజేష్, నియోజకవర్గ టిడిపి మహిళా కార్యదర్శి వెంబటాపుభారతమ్మ, గుజ్జువాయి మాజీ సర్పంచ్ సుబ్బలక్ష్మి మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ లో ప్రజలు హర్షం వ్యక్తం

ప్రభుత్వ విప్ గణబాబు వివరించిన తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం





**ములగాడ, పెన్ పవర్, జనవరి 21 :**జీ.వీ.ఎం సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం 59 వార్డు ములగాడ హౌసింగ్ కాలనీ రైతు బజార్ వద్ద మంగళవారం జరిగిన ప్రజా దర్బార్ .ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్పి.గణబాబుహాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు పలు సమస్యలతో వచ్చిన అర్జీదారులను సమస్య లు అడిగి తెలుసుకున్నారు.అర్హతలు ఉన్నా గత ఐదేళ్లుగా ప్రభుత్వ పథకాలు దక్కనివారు, , కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, హౌసింగ్ బి ఎల్ సి, రెవెన్యూ సమస్యలు,హౌస్ టాక్స్ సమస్య లు వినతలు వివిధ తీవ్ర సమస్యలతో వారు అర్జీలు ఇచ్చేందుకు వచ్చారు. ఆత్మీయంగా మా ట్లాడి వినతులు స్వీకరించడం జరిగింది.వారి బాధలను శ్రద్ధగా ఆలకించి తగు న్యాయం చేస్తా మని భరోసా కల్పించడం జరిగింది. బాధితుల! సమస్యలపై అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ విప్ గణబాబు వివరించిన తీరుపై ప్రజలు హర్షం వ్య క్తం చేశారు
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భుజంగ రావు , జోనల్ కమిషనర్ రాము, ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్(ఈ.ఈ) ప్రసన్న సంబంధిత అధికారులు , పెద్ద ఎత్తున ప్రజలు కూటమి నాయకులు మహి ళలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# అంతర్ల516%జు%హైవేరహదారిపై ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు.

**నడుచుకుని వెళుతున్న వ్యక్తి పైకి దూసుకువెళ్లిన ద్విచక్ర వాహనయువకులు.**

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 21 :**ద్విచక్ర వాహన ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం మండలంలోని, అంతర్ల గ్రామం వద్దనున్న ఆదివాసి ట్రస్ట్ సభ్యుడు కొర్ర బాలయ్య రహదారి పక్కన ఉన్న టీ దుకాణం వద్దకు వచ్చి టీ త్రాగి తిరిగి ట్రస్ట్ కార్యాలయం వద్దకు నడుచుకుంటూ వెళు తున్నాడు. ఇదే సమయంలో మల్లవరం గ్రామానికి చెందిన గిరిజన యువకులు కిల్లో నర్సింగరావు , కొర్ర బంగార్రాజు తమ ద్విచక్ర వాహనంపై గూడెం కొత్త వీధి వైపు వెళుతున్నారు. అంతర్ల వద్ద నడుచుకుని వెళుతున్న బాలయ్యను వీరు తమ ద్విచక్రవాహంతో బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బాలయ్యకు రెండు కాళ్లు విరిగిపోయాయి. ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకులకు తల ,చేతులు, కాళ్లకుతీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే క్షతగాత్రులను అంబులెన్స్లో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఏరియా ఆసుపత్రి వైద్యుడు సాయి కృష్ణ క్షతగాత్రులకు ప్రథమ చికిత్సను అందించి మెరుగైన వైద్యం కొరకు విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారు. ఇటీవల కాలంలో ఏజెన్సీలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, కనీసం బండిని ఎంత వేగంతో నడపాలి అనేది అవగాహన లేకుండా యువత ప్రమాదాల బారిన పడుతున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు యువతకు కౌన్సిలింగ్ నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.





# విశాఖ ఉక్కును కాపాడింది చంద్రబాబే -మంత్రి కొల్లు రవీంద్ర



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 21 :**విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర సహాయం చేసిందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరి గిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఈ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు ఉన్న పల్లా శ్రీనివాసరావు ఆమరణ నిరహార దీక్ష చేశారు. ఈ రాష్ట్రానికి అభివృద్ధి స్టీల్ ప్లాంట్ వల్ల సా ధ్యం అవుతుంది.గత వైసిపి పాలన లో కేవలం భూ దోపిడీ కోసం మాత్రమే స్టీల్ ప్లాంట్ వ్యవ హారం నడిపారు .రైల్వే జోన్ భవనాలు ప్రధాని చేతులు మీద ప్రారంభించారు.కూటమి ప్రభు త్వానికి ఉన్న చిత్త శుద్ధి కి ఇదే నిదర్శనం.99 శాతం భోగాపురం ఎయిర్ పోర్ట్ ఎర్త్ పనులు పూర్తి అయ్యాయి.37 శాతం రన్ వే పనులు జరిగాయి.దేశంలో గ్రీన్ ఎనర్జీ లో ఆంధ్ర ప్రదేశ్ ముందు ఉంటుంది.బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు కు అడుగులు పడ్డాయి.అనకాపల్లి లో గ్రీన్ స్టీల్ ప్లాంట్ మీద ఆర్సిలర్ సంస్థ మిట్టల్ తొ సిఎం చంద్రబాబు దావోస్ లో ఏం వో యూ చేసుకు న్నారు.ఐదేళ్ల క్రితం జగన్ ప్రభుత్వం విశాఖ లో భూములు కొట్టేశారు.దసపల్లా, వాల్తేరు క్లబ్ భూములు కూడా కొట్టే ప్రయత్నం చేశారు.విశా ఖ కు టి సి ఎస్ ,గూగుల్, సంస్థలు వస్తున్నాయి.

పోలవరం పనులు వేగంగా జరుగుతాయి. పోల వరం నుంచి బాహుదా వరకు అన్ని ప్రాజెక్టుల పరుగు పెడుతున్నాయి.ఏటా పది వేల క్యూసె క్కుల నీళ్ళు అందించే పనులు జరుగుతున్నా యి. స్టీల్ ప్లాంట్ లో పునరుత్తేజం తెచ్చింది చంద్రబాబు పల్లా శ్రీనివాసరావు,రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యు లు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రాన్ని ఒప్పించి డబ్బులు తెచ్చింది చంద్రబాబుస్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉంటే 1998-2000లోబి.ఎ. ఎఫ్.అర్ కు సహకరం ..అందించారు.ఆ రోజు మూడు వేల కోట్లు ప్రధాని వాజ్ పేయ్ ద్వారా ఇప్పించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పుడు 11400 కొట్లు ఇచ్చి కాపాడింది చంద్రబాబు.బాబు ఉంటేనే స్టీల్ ప్లాంట్ ఉంటుం ది.ఐదేళ్లు వైసిపి నాయకులు ప్లాంట్ కోసం మా నేసి కేసులు కోసం మాట్లాడారు తప్ప మరొకటి చెయ్యలేదు .విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం నుంచి 11400 సాయం రావడం అంత చిన్న విషయం కాదు అని అన్నారు కేంద్ర మంత్రి కూమార స్వామి, బిజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు యువ నాయకుడు నారాలోకేష్ కు ధన్యవాదా లు .4.1/2 ఏళ్ళు నుంచి కార్మికులు, నిర్వా సితులు పోరాటం మర్చిపోలేనిది.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుపోతుందని అపో హలు సృష్టిస్తున్నారు.టిడిపి కోటి మంది సభ్య త్వం మైలురాయి దాటింది.ఈసారి సాంకేతిక బాగా వినియోగించాం కేవలం 15 సెకన్లు లో మెంబర్ షిప్ ప్రక్రియ పూర్తి అయ్యింది.ఈ ఘన త పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుదే 30 ఏళ్ల పార్టీ నడిపిన చంద్రబా బు, నూతన సాంకేతిక జోడించిన యువ నాయ కులు నారా లోకేష్ ఘనత.రెండేళ్ల పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను 99 శాతం కెపాసిటీ నడిపితే సెయిల్ లో విలీనం చేయాలని కోరుతాం.స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు ఇస్తే ఇంకా బాగుం టుంది.స్టీల్ ప్లాంట్ కోసం పోరాడిన నిర్వాసితు లు సమస్య కూడా పరిష్కరించడానికి ఆలోచన చేస్తున్నాం.స్టీల్ ప్లాంట్ ఈ ప్రాంత సెంటిమెంట్

గడిచిన ఐదేళ్ళ దుర్మార్గపు పాలన నడిచింది.

గంగవరం పోర్టు లో వాటా అమ్మేశారు.కనీసం ఒక్కరోజు కూడా కార్మికులు దగ్గరకు వై.సి.పి నా యకుడు జగన్ వెళ్ళారా.కేవలం స్టీల్ ప్లాంట్ భూములు కొట్టేసే ప్రయత్నం చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి, రాష్ట్ర రోడ్లు భవనాలు చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొ న్నారు

## చింతపల్లి ప్రాంతీయ హాస్పటల్ లోవైద్యాధికారులు సరిఅయిన వైద్యం చెయ్యక

- ముగ్గురు చిన్నారులు మృతికి
- వైద్యాధికారులు కారణం
- పీసా కమిటీ ఉపాధ్యక్షుడు లోచలి రాజారావు





**చింతపల్లి పెన్ పవర్ జనవరి 21:** చౌడుపల్లి పంచాయతీ వాముగడ్డ కొత్తూరు లో 20 రోజుల వ్యవధిలో గ్రామానికి చెందిన ముక్కు పచ్చని ఆరని చిన్నారులు మృతి కారకులైన వైద్యాధికారులపై వీధిలో నుంచి తప్పించి, చిన్న పిల్లల వైద్య నిపుణురాలు నియమించాలని మృతుల కుటుంబాల సభ్యులు పొత్తురు కృష్ణవేణి, సాగిన రాజబాబు, గ్రామ సభ పీసా కమిటీ ఉపాధ్యక్షుడు లోచలి రాజారావు ఆరోపించారు. మంగళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు చిన్నపాటి జ్వరాలు సోకిన వెంటనే దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఒకపక్క వైద్యాధికారులు సూచిస్తుంటే, జ్వరాలు సోకిన వెంటనే చిన్న పిల్లలను చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను విన్నవించుకుంటే, ఫోన్ లోనే వైద్యసేవాలందించి విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రికి రిపరల్ పంపిస్తున్నారని, విశాఖపట్నం ఆసుపత్రికి చిన్న పిల్లలను తీసుకువెళ్తే అక్కడ వైద్యాధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు చింతపల్లి వైద్య నిపుణురాలు వైద్యం చేసి ఉంటే తమ పిల్లలు బ్రతికుండే వారిని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఆరోపించారు. టిక్ టాక్ రోల్స్ చేసేందుకు ఉన్న శ్రద్ధ చిన్న పిల్లలకు వైద్య సేవలు అందించేందుకు శ్రద్ధ చూపిస్తే చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందడంతో పాటు తమ పిల్లలు బ్రతికి తమ కుటుంబాల మధ్య ఉండేవారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి చిన్నపిల్లల వైద్యా వైద్య నిపుణులు కూటమి ప్రభుత్వం నియమించి, ఇటువంటి సంఘటనలు పునరావత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సాగిన బాలయ్య పడాల్, సాగిన సింహాచలం పడాల్, సాగిన సోమలింగం, సాగిన రాజుబాబు, సాగిన చిన్నబ్బాయి, సింహాచలం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బలపం పంచాయతీ వీరవరం గ్రామంలోసొంత నిధులతో పాఠశాల భవనాన్ని నిర్మించుకున్న గ్రామస్తులు.

పాఠశాల భవనాలు దుస్థితినిపట్టించుకోని ప్రభుత్వం.



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 21:**-చింతపల్లి మండలం మారుమూల బలపం పంచాయితీ వీరవరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం లేక ఆ గ్రామస్తులే స్వయంగా సొంత నిధులతో పాఠశాల భవనాన్ని నిర్మించుకున్నారు. గ్రామ వార్డు సభ్యుడు పాంగిలింగరాజు ఆధ్వర్యంలో ఆ గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ కలిసి గవర్నమెంట్ సహాయం కోసం ఎదురు చూడకుండా తమ పిల్లలు బాగా చదువుకోవాలని సమాజంలో తమ పిల్లలకు మంచి గుర్తింపు ఉండాలని వారి స్వయంగా తమ సొంత నిధులను వెచ్చించి పాఠశాలకు సంబంధించి రేకుల షెడ్యూల్ నిర్మించుకున్నారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఇప్పటికీ చాలా గ్రామాలలో పాఠశాల లకు సొంతభవనాలు లేవని ప్రభుత్వం ఆ దిశగా దృష్టి సాధించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఐ టి డి ఏ పి ఓ ప్రత్యేక దృష్టి పెట్టి బలపం పంచాయితీ పరిధిలో సందర్శించి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విశాఖ లో చోరీ గురైన సొత్తు రికవరీ మేళ

సిటీ పోలీస్ కమిషనర్ డా. శంకబ్రాత బాగ్చీ చేతులు మీదగా బాధితులకు అందజేత





**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 21 :**విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం రికవరీ మేళా నిర్వహించారు. సిటీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్స్ లో నమోదై న చోరీ కేసుల్లో రికవరీ అయిన సొత్తును బాధి తులకు పోలీస్ కమిషనర్ మేళా ద్వారా అందజే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతినె ల నిర్వహిస్తున్న మేళాలో అత్యధికంగా రికవరీ ఈనెల వసూలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో పం డుగ సమయాలు కావడంతో చోరీలు విశాఖలో జరుగుతున్నాయని గత మూడు సంవత్సరాల నుంచి జరుగుతున్న చోరీలకు కట్టడి చేస్తూ ఆ ధునిక పరిజ్ఞానంతోనూ మరియు క్రైమ్ డివిజన్ చాతుర్యంతో మునుపటి కన్న క్రైమ్ రేటు త గ్గిందని ఇందుకు సహకరించిన క్రైమ్ విభాగాని కి సంబంధించిన అధికారులు అందరికి అభినం దనలు తెలియజేశారు. చోరీ రికవరీ అయిన సొత్తు వివరాలు తెలిపారు. ఆ వివరాలు ఈల ఉన్నాయి. (పుత్తడి) బంగారం ఒక కేజీ, వెండి ఆభరణాలు రెండున్నర కేజీలు, నగదు 12 లక్ష ల 760 ,ద్విచక్ర వాహనాలు 10 ,1 మూడు చక్రా ల వాహనం ఆటో, మొబైల్ ఫోన్లు 329 ,కాపర్ కేబుల్ 100 మీటర్లు, సొత్తును నేరస్తుల నుండి రికవరీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వాటి విలువ అక్షరాల 90 లక్షల 53,226 రూపా యలు ఉంటుందని తెలిపారు. క్రైబ్ రేట్ ని త గ్గించేందుకు త్వరలో నవయుగ నిర్మాణం పేరు తో ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం క్రైమ్ రేటు తగ్గించేందుకు విద్యార్థి దశ నుంచే ప్రణాళికలు ఏ విధంగా చేపట్టాలో ప్రతి పాఠశా లలోనూ కళాశాలలోనూ అవగాహన కల్పిస్తా మని ఆయన అన్నారు. నిరంతరం క్రైమ్ జరిగే పోలీస్ స్టేషన్లను గుర్తించి హాట్స్పాట్లుగా ఏర్పా టైన వాటిని నివృత్తి చేసేందుకు డ్రోన్ సాంకేతిక టెక్నాలజీని కూడా ఉపయోగిస్తామని ఆయన అన్నారు. సిటీ పరిధిలో ఏ నగరాన్ని చూసిన విశాఖను తలదన్నే విధంగా తయారు చేసేందు కు అభివృద్ధి చెందుతున్న సిటీలో క్రైమ్ రేట్ ని తగ్గించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటా మని ఆయన తెలియజేశారు.క్రైమ్ డి.సి.పి కే.లతా మాధురి మాట్లాడుతూ వ్యవస్థలో పార దర్శకతకు కొలమానంగా పోలీస్ కమిషనర్ చర్యలు ఉంటున్నాయని దానికి ఒక ఉదాహర ణ తెలిపారు ఒక కానిస్టేబుల్ వృత్తి ఒత్తిడిని తట్టుకోలేక చనిపోతున్నాను అని సి.పి కే తెలియపరచడం కొసమెరుపు అయితే ఆ విష యాన్ని చాకచక్యంగా పరిష్కరిస్తూ సి.పి ఔదా ర్యాన్ని ప్రజలందరికీ తెలియపరిచారు.ఒక మర ణాన్ని ఆపి తన సమస్యను ఏ విధంగా పరిష్క రించారో తెలియజేశారు.చోరీ కేసుల్లో నిందితు డులా ఒక్క మంచి వాడు కూడా బలి కాకూడ దనే దర్యాప్తులో ప్రతి ఒక్కరు ఆలస్యమైన ఆధా రాలతో పట్టుకోండి అంటూ ఒత్తిడిని జయిం చండి అంటూ అధికారులకు సిబ్బందికి తెలియ చేశారని ఆమె తెలిపారు.సిటీ పరిధిలో సర్వ స్వం కోల్పోయిన బాధితులు రాదు అనుకున్న నగదును బంగారాలను సిపి చేతుల మీదుగా అందుకోవడంతో వ్యవస్థను మరియు సిటీ పోలీ స్ కమిషనర్ అవలంబిస్తున్న చర్యలను పలు వురు హర్షించారు. వ్యవస్థ పై మరింత గౌరవం పెరిగిందని పలువురు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో క్రైమ్ డిసిపి లతా మాధురి, సిసిఎస్ క్రైమ్ విభాగం ఏ వెంకటరావు క్రైమ్ విభాగం ఏసిపి లక్ష్మణరావు,హార్బర్ సబ్ డివి జన్ క్రైమ్ విభాగం సి.ఐ జి శ్రీనివాస్, మల్కా పురం పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్సై ఎం.వి రమ ణ ,పెందుర్తి క్రైమ్ విభాగం ఎస్సై సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.





## సొలగంపుట్టు నుండి వందనపల్లి బీటీ రోడ్డు నిర్మాణం

- ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 60 లక్షలు కేటాయింపు.
- పంచాయతీ సర్పంచ్ వంతాల రత్న, ఎంపిటిసి చెండ కొండమ్మ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 21.**మండలంలో గల బంగారుమెట్ట పంచాయతీ, సొలోగంపుట్టు నుండి వందనపల్లి గ్రామం వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం జరగడం ఎంతో ఆనందంగా ఉందని బంగారు మెట్ట పంచాయతీ స్థానిక సర్పంచ్ వంతాల రత్న, ఎంపిటిసి కొండమ్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు తరువాత తమ గ్రామానికి రహదారి నిర్మాణాలు జరుగుతుండడంతో ప్రజలు ఆనందంగా ఉన్నారని, గతంలో అనేక ప్రభుత్వాలు మారినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేదు అన్నారు. ఈ నేపథ్యంలో రహదారి నిర్మాణానికి ప్రజాప్రతినిధుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రహదారి నిర్మాణానికి కృషి చేశామన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు 60 లక్షల రూపాయలతో రహదారిని నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వంతాల మోహన్ రావు, చెండా జగన్నాథం, వంతాల కొండలరావు, వార్డు మెంబర్ కొర్ర సోమన్న, జె ఈ మురల్లి కృష్ణ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పీ.ఎం జన్మన్ గృహ నిర్మాణం యూనిట్ కాస్ట్ పెంచాలి.



**అరకులో పెన్ పవర్ 21:**ప్రధానమంత్రి జన్మన్ యోజన గృహ నిర్మాణం విలువలు పెంచాలని, అరకులోయ నియోజకవర్గం పివిటిజి సంఘం సభ్యులు మంగళవారం అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న ప్రధానమంత్రి జన్మాన్ యోజన గృహ నిర్మాణానికి యూనిట్ కాస్ట్ గృహ నిర్మాణం విలువ సరిపోవటం లేదని. గృహ నిర్మాణం విలువలు పెంచాలని పివిటిజి సంఘం సభ్యులు, పివిటిసి నాయకులు ఉన్నత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదులు సైతం అందిస్తున్నామని వారు తెలిపారు. అయితే మంగళవారం అరకులోయ నియోజకవర్గం వివిధ గ్రామపంచాయతీల పి వి టి జి సంఘం సభ్యులు జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ ను కలిసి పీఎం జన్మన్ గృహ నిర్మాణం యూనిట్ విలువల కాస్ట్ పెంచాలని ఫిర్యాదు చేసినట్టు మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఉమ్మడిగా గృహ నిర్మాణం నిర్మించుటకు అధికారులు ఎటువంటి అభ్యంతరాలు తెలపకుండా గృహ నిర్మాణం బిల్లులు చెల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి జన్మన్ గృహ నిర్మాణం ద్వారా పి వి టి సి గ్రామాలకు అందించే ఇతర అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన అమలు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. అయితే అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పి వి టి సి సంఘం సభ్యులు ఎస్.రామ్ చందర్ , జి.శ్రీరాములుపీ.రామారావు కే.ప్రసాద్ ,కే.రాంబాబు ,జి.జగన్నాధం ,కే.అప్పన్న, వి.గోపాల్ కె మోహన్ రావు తదితరులు, పాల్గొన్నారు.

## నిరంతరం పారిశుద్ధ్య తనిఖీలు.

**మండపేట. పెన్ పవర్ జనవరి 21 :**పట్టణ సుందరీకరణ లో భాగంగా నిరంతరం పారిశుధ్య తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు.

మండపేట పురపాలక సంఘ కమీషనరు టి.వి.రంగారావు మంగళవారం ఉదయం వార్డులలో పారిశుధ్య తనిఖీ పర్యవేక్షణలో భాగంగా మెయిన్ రోడ్డు రాజారత్న జంక్షన్ లలో పర్యటించారు. రాజారత్న జంక్షన్ దగ్గర ఉన్నా చాందిని టిఫిన్ సెంటర్ వద్ద రోడ్డు పై చెత్త వేశారు. ఆ టిఫిన్ సెంటర్ యజమానికి స్పాట్ ఫైన్ రూ.200/-లు విధించారు. కమీషనర్ టి.వి. రంగారావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో దుకాణాలు వ్యాపార సముదాయాల వద్ద చెత్త చెదరాలను పారవేయకుండా పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ డి ఈ శ్రీనివాస్, శానిటేషన్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా.ఎమ్మెల్యే వేగుళ్ళ.

**మండపేట. పెన్ పవర్.జనవరి 21 :**ఉత్తరాంధ్రకేగాక యావత్తు ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. వేలాదిమంది తెలుగువారు కలసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ప్రధాని మోది సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హస్తీన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందన్నారు. నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజిని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబునాయుడు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఉక్కు కర్మాగారానికి రికార్డ్ స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడిందన్నారు. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ ను గట్టిక్కించింది చంద్రబాబు నాయుడేనని అన్నారు. ఈ వైసీపీ నాయకులు ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో రాష్ట్రప్రజలు లేరని ఎమ్మెల్యే వేగుళ్ళ పెర్కొన్నారు.

## చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా

- టిడిపి అరకు ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర



**పెన్ పవర్, జనవరి 21** ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కృషితోనే విశాఖకు ఆర్థిక భరోసా లభించిందని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపిఎస్ఆర్టిసి విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ .14000 కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో మంగళవారం అరకులోని ఆయన స్వగృహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సియ్యారి దొన్ను దొర గారు మాట్లాడుతూ

ఉత్తరాంధ్రకే కాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారమైన విశాఖ కర్మాగారం వేలాది మంది తెలుగోళ్లు కలిసి విరోచిత పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజీవింప చేయడానికి ఎన్ డి ఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. తనపై ఉన్న కేసుల నుంచి తనకు విముక్తి కల్పించండి కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టు పెడతానని సీఎం గా జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్లేవారని నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినాకు వెళ్లి వస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తీనా పర్యటనకు వెళ్లి వచ్చిన ప్రతిసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెబుతూనే ఉందని నేడు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు 11,440 కోట్ల రూపాయలు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదముద్ర వేసిందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలని, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు. మూడు మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కోరుకుందని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లయినా అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ భారత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జిఎస్టి చెల్లింపులకు రూ. 500 కోట్లు ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ .1,150 కోట్ల రూపాయలు చొప్పున మొత్తం రూ.1650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సహాయం అందించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు గారి కృషికి ఫలితంగా రూ.11440 కోట్ల సాయాన్ని కేంద్రం ప్రకటించడం అభినందనీయమన్నారు. 1994లో నష్టాల పేరుతో బిఐఎఫ్ ఆర్ ప్రమాదం ఏర్పడితే దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించిందని ఆ సమయంలో ఎర్రం నాయుడు గారి నేతృత్వంలో టిడిపి ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని చెప్పారు. 1998లో నాటి ప్రధాని వాజ్ పాయ్ గారితో మాట్లాడి రూ.1650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని రుణంపై వడ్డీని మాఫీ చేసి బి ఐ ఎఫ్ ఆర్ కు వెళ్లకుండా తప్పించాలని టిడిపి ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్ర అభివృద్ధి కోసం కన్సల్టెంట్ కూడా ఏర్పాటు చేశారన్నారు. రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని 2002లో అప్పటి ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందని తెలిపారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ ను గట్టి ఎక్కించింది చంద్రబాబు గారేనని తప్పుడు కోతలతో వైసిపి ఎంత దుష్ప్రచారం చేసిన వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన స్పష్టం చేశారు.

మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, పెదలబుడు సర్పంచ్ దాసుబాబు, మాజీ ఎంపిటిసి కుమార్, సుంకర మెట్ట మాజీ సర్పంచ్ పెట్టెలి రాము, పద్మాపురం మాజీ సర్పంచ్ కొర్ర ఓనది, అనంతగిరి మండలం జనసేన అధ్యక్షుడు సిట్టం నాయక్ మురళి, యువ నాయకుడు వంతల వెంకటరావు, రాజ్ కుమార్, నాగు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## నేటికీ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కే: ఎమ్మెల్యే సత్యానందరావు

**చంద్రబాబు చొరవతో విశాఖ ఉక్కుకు ఊపిరి**



**కొత్తపేట, పెన్ పవర్, జనవరి21:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి చొరవతో విశాఖ ఉక్కు ఊపిరి పోసుకుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట మండలం వాడపాలెం కార్యాలయం వద్ద జరిగిన పాత్రికేయ సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులు జరిపి ,ప్రధాన మంత్రి మోదీని ఒప్పించి 11,440 కోట్ల రూపాయలు సాయాన్ని అందించారని ఆయన తెలిపారు.దీంతో యావత్తు ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేసారని చెప్పారు.గత జగన్ ప్రభుత్వం విశాఖ ఉక్కుపై నీలి నీడలు కమ్మిందని, తద్వారా కర్మాగారాన్ని నాశనం చేసి భూములను దోచుకునేందుకు కుట్ర చేశారని విమర్శించారు. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం జోక్యంతో ఉత్తరాంధ్రా నాయకులు పోరాటం చేశారని, అలాగే చంద్రబాబు అధికారంలోకి రాగానే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామని ప్రకటించడంతో గత ప్రభుత్వం వెనక్కి తగ్గిందని చెప్పారు.ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ఉక్కు కర్మాగారాన్ని వైసీపీ తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నాశనం చేసిందన్నారు.1994 లో నష్టాల పేరుతో బి ఐ ఎఫ్ ఆర్ ప్రమాదం ఏర్పడితే కర్మాగారాన్ని అమ్మేయాలని చూస్తే, చంద్రబాబునాయుడు,యర్రంనాయుడు పోరాటంతో అప్పటి ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తుచేశారు.అనంతరం 1998 లో తెలుగుదేశం పార్టీ ఎంపీలు అప్పటి ప్రధాని వాజపేయ్ ని కోరడంతో నష్టాల నుండి బయటకు తీసుకొచ్చారని అన్నారు.ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేసిందనినే విషయం 2002 లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు.విశాఖ ఉక్కును కాపాడింది ఆనాడు,నేడు చంద్రబాబునాయుడేనని అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో లాభాల బాటలో నడిపిస్తారని చెప్పారు.ఆనాటి ఉద్యమమే కాదని నేటికీ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కే అని ఎమ్మెల్యే సత్యానందరావు స్పష్టం చేశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ కు భారీ ప్యాకేజీ



- కేంద్ర మంత్రికి జీ.వీ.ఎల్ ధన్యవాదాలు




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 21** :ఆర్.ఐ.ఎన్.ఎల్ కు 11440 కోట్ల భారీ ప్యాకేజీ ని ప్రకటించడం ద్వారా నిరాశలో ఉన్న వేలాది మంది కార్మికులు, ఉద్యోగులకు పూరటను క ల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి, మరి యు భారీ పరిశ్రమలశాఖ మంత్రి కుమారస్వా మికి బిజెపి మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మంగళవారం వారి కార్యాల యంలో కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. మరియు ప్రత్యేక చొరవ తీసుకున్నం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలియజేశారు,ఈ సందర్భంగా కుమార స్వామిని విశాఖపట్నంకు రమ్మని జీ.వీ. ఎల్.ఆహ్వానించగా దానికి కేంద్ర మంత్రి సాను కూలంగా స్పందిస్తూ వేలాదిమంది కార్మికుల మరియు ఉద్యోగుల జీవనోపాధి ఉత్తరాంధ్ర సెంటిమెంట్ గా నిలిచిన ఆర్.ఐ.ఎన్.ఎల్ కార్మి కులకు మరింత నమ్మకాన్నివడం తమ బాధ్య తని అందుకై తప్పనిసరిగా విశాఖ త్వరలో సందర్శిస్తానని తెలియచేసారు.జనవరి 30వ తేదీన తన విశాఖ పర్యటన ఖరారు చేయను న్నామని కేంద్ర మంత్రి తెలియచేసారు.ఈ సంద ర్భంగా జీ.వీ.ఎల్ మాట్లాడుతూ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వవల సిన అవసరం ఎంతైనా ఉందని తాను పార్లమెం ట్లో అనేకమార్లు ప్రస్తావించిన విషయాన్ని, అలా గే మంత్రి కుమారస్వామి వైజాగ్ స్టీల్ ప్లాంట్ సం దర్శన సందర్భంగా తాను ప్రస్తావించిన అంశా ల్ని జీ.వీ.ఎల్ కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. దీనిపై స్పందిస్తూ కుమారస్వామి ఈ ఆర్థిక ప్యా కేజీ ఆధారంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పున రుద్ధరణ తప్పనిసరిగా సాధిస్తామన్న ఆశాభావా న్ని వ్యక్తం చేశారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి






- కిలగాడ, కరీముక్కిపుట్, కించాయిపుట్టు పంచాయతీలలో పశు వైద్య శిబిరం ఏర్పాటు.
- జనవరి 20 నుండి 31 వరకు మండలంలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాం.
- మండల పశువైద్యాధికారిని ఎం సౌజన్య దేవి.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 21.**మండల వ్యాప్తంగా ఈ నెల 31 వరకు నిర్వహించనున్న పశు వైద్య శిబిరాన్ని గిరిజన పాడి రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ముంచంగిపుట్టు మండల పశు వైద్యాధికారిణి మత్స్యరాస సౌజన్య దేవి అన్నారు. మండల పరిధిలో కిలగాడ, బాకుబెడ్డ, కరీముక్కిపుట్ పంచాయతీ దూలిపుట్, కించాయిపుట్ పంచాయతీ మినుములుపుట్టు గ్రామాలలో సోమ మంగళవారలలో రెండు రోజులుగా పశు వైద్య శిభిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మంగళవారం మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలతో ఈనెల 20 నుండి 31 వరకు పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, గత రెండు రోజులుగా ఆయా గ్రామాలలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మూగ జీవాలకు వైద్యం అందించమన్నారు. 440 గొర్రెలు మేకలు, 375 పశువులు, పెయాలకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. పాడి పశువులకు సీజనల్ లో ప్రభాలే వ్యాధుల పట్ల ఈ ఉచిత పశువైద్య శిభీరాలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్పూర్తి ఉట్టిపడేలా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, పెన్ పవర్ జనవరి 21:** జాతీయ స్పూర్తి ప్రస్ఫుటించేలా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 26వ తేదీన అనకాపల్లి ఎన్.టి.ఆర్. స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలన్నారు. గణతంత్రదినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధిత శాఖల సమన్వయంతో సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వేడుకల నిర్వహణకు నిర్ధేశించిన మినిట్ టు మినిట్ అనుసరించి ఏర్పాట్లు ఉండాలన్నారు. అలాగే ప్రధాన వేదికు సంబంధించి ఏర్పాట్లు ప్రొటోకాల్ కు అనుగుణంగా రూపొందించాలన్నారు. రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనే అతి ముఖ్య అతిధులకు, విఐపిలు, ఇతర ప్రజా ప్రతినిధులకు, సాధారణ ప్రజానీకానికి, ప్రత్యేక గ్యాలరీలు, సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ స్పూర్తి, సమగ్రత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై స్టాల్స్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రగతిని కనబర్చేవిధంగా ఆకర్షణీయంగా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. అందరి సమిష్టి కృషితో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

సమావేశంలో ఎస్.పి. తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్ డి ఒ లు షేక్ ఆయిషా, వివి రమణ, ఎఎస్పి దేవప్రసాద్, సిపిఒ జి.రామారావు, కలెక్టరేట్ ఎఒ బి.వి.రాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాల ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 21:**0-5 ఏళ్ల వయస్సు గల చిన్నారుల ఆధార్ నమోదుకు అవకాశం కల్పిస్తూ బుధవారం నుంచి స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో బాలఆధార్ కేంద్రాలు నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి తెలిపారు. బాల ఆధార్ కేంద్రాల నిర్వహణపై మంగళవారం ఎంపీడీవో ఏ.రాజు, బాల ఆధార్ నిర్వాహకుడు పాలూరి త్రిమూర్తులు ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. 22వ తేదీ ఆలమూరు, 23వతేదీ ఉదయం చెముడులంక, మధ్యాహ్నం బడుగువానిలంక, 24వ తేదీ ఉదయం నర్సిపూడి, మధ్యాహ్నం నవాబుపేట, 25వ తేదీ ఉదయం జొన్నాడ,మధ్యాహ్నం మూలస్థానం, 27వ తేదీ చొప్పెల్ల, 28వ తేదీ ఉదయం చింతలూరు, మధ్యాహ్నం పెదపళ్ల, 29వ తేదీ ఉదయం పెనికేరు, మధ్యాహ్నం కలవచర్ల, 30వ తేదీ ఉదయం పినపళ్ల, మధ్యాహ్నం సంధిపూడి, సూర్యారావుపేట, 31వ తేదీ ఉదయం మడికి, మధ్యాహ్నం గుమ్మిలేరుల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బాల ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు.

## జోలపుట్టులో డ్రోన్ కెమెరాలతో పర్యాటక కేంద్రం పరిశీలన

- మచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్ర జలాశయ పరిసరాల పరిశీలన
- గొడిపుట్టు గ్రామంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తింపు.







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 21.**జోలపుట్టు జలాశయ పరివాహక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చుటకు ప్రభుత్వం ముందడుగు వేసింది. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల జోలపుట్టు పంచాయతీ కేంద్రంలో మచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రానికి నీరు నందించే జలాశయ పరిసరా ప్రాంతాలను మచ్ ఖండ్ విద్యుత్ ఉద్యోగుల బృందం డ్రోన్ కెమెరాల సహాయంతో మంగళవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా బోటు షికారు ప్రాజెక్టు ఎంత మేర జలాశయంలో అనుకూలమో పరిశీలన చేశామన్నారు. రిజర్వాయర్ ఆనుకొని ఉన్న చుట్టు పక్కల ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి విద్యుత్ శాఖకు సంబంధించినవి ఎంత మేరకు ఆవరించి ఉందో డ్రోన్ కెమెరా సహాయంతో సర్వే నిర్వహించగా గొడ్డిపుట్టు గ్రామంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్టు గుర్తించమన్నారు. అనంతరం రిజర్వాయర్ చుట్టుపక్కల బృందా సభ్యులు క్షుణ్ణంగా పరిశీలన చేసి ఆ నివేదికను ప్రభుత్వానికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల తహసీల్దార్ నర్సమ్మ, జొలపుట్టు పంచాయతీ సర్పంచ్ దొర నీలకంఠం, ఆర్ ఐ లు, రవి, కామరాజులతో పాటు వైసీపీ నేతలు ఎండి సులేమాన్, భగత్రాం, టిడిపి నేత వి రామస్వామి, సదానందం, సచివాలయ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీకి సంక్రాంతి ఆదాయం రెండు కోట్ల పైమాటే,,,

- గత సంవత్సరంకంటే 35 శాతం సురక్షితంగా ప్రయాణికులను గమ్యానికి చేరవేసిన ఆర్టీసీ
- విశాఖ జిల్లా ప్రజా రవాణా అధికారి: బి అప్పల నాయుడు







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 21:** ఏపీఎస్ఆర్టీసీ ద్వారకా బస్ స్టేషన్ విశాఖపట్నం నుండి సంక్రాంతి స్పెషల్ బస్సులు సంక్రాంతి ముందు సుమారు 1100 బస్సులు,సంక్రాంతి తర్వాత 300 బస్సులు విశాఖ జిల్లా నుండి ప్రయాణికుల సౌకర్యార్థం తిప్పడం జరిగిందని జిల్లా ప్రజా రవాణా అధికారి విశాఖపట్నం బి అప్పలనాయుడు. ఒక ప్రకటనలో తెలియజేశారు. విజయనగరం జోన్లో సుమారు 2000 బస్సులు.ద్వారక బస్ స్టేషన్ విశాఖపట్నం నుండి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఎప్పటికప్పుడు ప్రయాణికులను చేరవేస్తూ,, వివిధ ప్రాంతాల నుండి ట్రైన్ లో వచ్చిన వారిని ద్వారక బస్ స్టేషన్ విశాఖపట్నం నుండి ముఖ్యంగా హైదరాబాద్ కు 2500 బస్సు 80 బస్సులు విజయవాడకు 200 బస్సులు రాజమండ్రి కి 60 బస్సులు శ్రీకాకుళం ఒక 400 టిప్పులు విజయనగరం 30 ట్రిప్పులు ప్రయాణకుల రద్దీన్ బట్టి ఎప్పటికప్పుడు విచారిస్తూ వారికి ఏ ఇబ్బంది కలగకుండా వారి గమ్యస్థానాలకు చేరుకునేలా బస్సులు ఏర్పాటు చేసినట్లు, సంక్రాంతి అయిన తర్వాత 16వ తేదీ నుండి 21 వరకు విశాఖ జిల్లా నుండి సోమవారం 300 బస్సులను తిప్పినట్టు, విజయనగరం నుండి 700 ట్రిప్పులు వివిధ ప్రాంతాలకు స్పెషల్ బస్సులు వేయడం జరిగిందని,ప్రజల నుండి ఒక రూపాయి కూడా అదరపు చార్జీలు వసూలు చేయకుండా విశాఖ జిల్లాకు సుమారు రెండు కోట్ల రూపాయలు ఆదాయం రావడంతో పాటు గత సంవత్సరం కంటే 35 శాతం అదనంగా ప్రయాణంలో ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం మరియు ఎండి ఆదేశాల ప్రకారం ఎప్పుడు కప్పుడు ప్రయాణికులను చేరువై వివిధ రూట్లలో బస్సులను నడిపామని, సహకరించిన ప్రయాణికులకు అధికారులకు, సూపర్వైజర్లకు. సిబ్బంది అందరికీ కూడా జిల్లా ప్రజా రవాణా అధికారి బి అప్పలనాయుడు.పత్రికా పరంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రతి కుటుంబానికి వందరోజులు పనిదినాలు కల్పించాలి




జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి, పెన్ పవర్ జనవరి 21:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.) ద్వారా ప్రతి కుటుంబానికి వందరోజులు పని దినాలు కల్పించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలుపై డుమా, హౌసింగు, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధులతో చేపట్టిన పల్లెపండుగ పనులను సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. లక్ష్యం మేరకు ప్రతి కుటుంబానికి వందరోజులు పనిదినాలను కల్పించాలని, ఇండ్ల నిర్మాణం చేసుకొనే లబ్దిదారులకు 90 రోజులు పనిదినాలు కల్పించాలని తెలిపారు. రోడ్లు, ఫారం పాండ్స్, ఇంకుడు గుంతలు, పట్టుపరిశ్రమ షెడ్డలు, గోకులం షెడ్డులు, పల్లెవనాలు, అంకుడు కర్ర పెంపకం, వ్యవసాయ అనుబంధ పనులు లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

సమావేశంలో డుమా ప్రోజెక్టు డైరెక్టరు ఆర్. పూర్ణిమాదేవి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.నాయుడు, జిల్లా పశు సంవర్దకశాఖాధికారి డా.బి. రామమోహనరావు , హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు వై. శ్రీనివాస్, ఎపిఒలు, ఎపిడి.లు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత





**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 21 :**రాష్ట్ర హెూం శాఖామాత్యుల వంగలపూడి అనిత విజయనగరం జిల్లా పోలీసు కార్యాల యాన్ని జనవరి 21 న సందర్శించి, పోలీసుల నుండి గౌరవ వంద నం స్వీకరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ రాష్ట్ర హెూం శాఖామా త్యులు వంగలపూడి అనితకు పుష్ప గుచ్ఛంను అందించి, స్వాగతం పలికారు. అనంతరం వంగలపూడి అనిత మాట్లాడుతూ జిల్లా పోలీ సు మరియు ఆర్మ్డ్ రిజ ర్వు కార్యాలయాల అభివృద్ధి మరియు ఆధునీకరణకు అవసరమై న నిధులను మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనల ను పంపాలని జిల్లా ఎస్పీని కోరారు. పోలీసు కార్యాలయంలోని ప్రతీ సీటును సందర్శించి, మినిస్టీరియల్ సిబ్బంది నిర్వర్తించే విధులు, వారి యోగ క్షేమాలను అడి గి తెలుసుకున్నారు. పోలీసు నియామక ప్రక్రియ లో భాగంగా ప్రతీ రోజూ ఉదయం 4గంటలకే విధులకు హాజరవుతున్నారని, కష్టపడుతున్నా రని, రేపటితోనియా మక ప్రక్రియ ముగుస్తున్న ట్లుగా రాష్ట్రహెూంమంత్రికి జిల్లా ఎస్పీతెలిపారు. అనంతరం,రాష్ట్ర హెూంశాఖామాత్యులు జిల్లా పోలీసు కార్యాల య ప్రాంగణంను, ఆర్మ్ డ్ రిజర్వు కార్యాల యాన్ని సందర్శించారు. పోలీ సు నియామక ప్రక్రియ ఏవిధంగా జరుగుతున్న ది జిల్లా ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. నియా మక ప్రక్రియ పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా పోలీ సుశాఖ బలోపేతం అవుతుందన్నారు. ఇటీవల రామభద్రపు రం పోలీసు స్టేషనులో ఆరు మాసా ల పసికందు పై అఘాయిత్యానికి పాల్పడిన నిం దితుడికి కేసు నమోదైన ఐదు మాసాల వ్యవధి లోనే 25 సం. లు జైలుశిక్ష విధించే విధంగా ప్రాసి క్యూషను పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టినం దుకుగా ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేకంగా అభినం దించారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు చ ర్యలు చేపట్టాలన్నారు. ఛార్జ్ షీట్స్ ను నిర్ధిష్ట సమ యంలోగా న్యాయ స్థానాల్లో దాఖలు చే యాలని, కేసుల వివరాలు, దర్యాప్తు అంశాల ను ఎప్పటికప్పుడు సీ.సీ.టీ.ఎన్.ఎస్ సకాలంలో నేర నియంత్రణలో సాంకేతికతను,సి.సి కెమెరా లను, డ్రోన్స్ వినియోగించాలన్నారు.నేర నియం త్రణలో సి.సి కెమెరాలు,డ్రోన్స్ ఎంతగానో ఉప యోగపడుతున్నాయని, సి.సి కెమెరాల ఏర్పా టుకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని, ము ఖ్య కూడళ్ళు, ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేప ట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఒక డ్రోన్ 20మంది పోలీసులు చేసే పని చేసే అవకాశం ఉందని, ప్రతీ పోలీసు డ్రోన్ ఆపరేట్ చేసే విధం గా శిక్షణ పొందాలన్నారు. జిల్లాలో ప్రతీ పోలీసు స్టేషనుకు డ్రోన్ ఆవస్యకత ఉందని, త్వరలో 30 డ్రోన్స్ ను అందించేందుకు కృషి చేస్తానని జిల్లా ఎస్పీకి రాష్ట్ర మంత్రివర్యులు స్పష్టమైన హామీ నిచ్చారు. డ్రోన్స్ ను వినియోగించేందుకు అవస రమైన శిక్షణను త్వరితగతిన పూర్తి చేయాలని, డ్రోన్ శిక్షణలో మహిళా పోలీసు కానిస్టేబుళ్ళకు ఎక్కువగా ప్రాధాన్యత కల్పించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను రాష్ట్ర హెూంశాఖామాత్యులు అనిత ఆదేశించారు.రాష్ట్ర హెూం శాఖామాత్యు ల వెంట రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివా స్, పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పల నా యుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిథి గజపతిరాజు, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఒఎస్టీ అనిల్ పులిపాటి, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వర రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.






# కాల పరిమితి చెల్లక ముందే తారురోడ్డు పెచ్చులూడి ధ్వంసం








### పట్టించుకోని అధికారులు, గుత్తేదారుడు

**కుమడ, బూసిపుట్టు, జామి గూడ మీదుగా ఒడిస్సా బోర్డర్ వరకు రోడ్లన్నీ పెచ్చులూడి, గోతులు ఏర్పడ వైనం.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 21.**గుత్తేదారుని నిర్లక్ష్యం, స్పందించని అధికారులతో ఆ మార్గంలో ప్రయాణించే వాహన చోదకులకు రోడ్డు శాపంగా మారాయి. కాలపరిమితి చెల్లక ముందే రోడ్లన్నీ పెచ్చులూడి, గోతులు ఏర్పడి చిందరవందరగా మారాయి. వివరాల్లోకి వెళితే.. భారతప్రభుత్వ గ్రామీణభివృద్ధి నిధులతో, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా ఏఓబి సరిహద్దు పిడి రోడ్డు నుండి రూడకోట మీదుగా కుమ్మడ, బూసిపుట్టు, జామిగూడ గ్రామ పంచాయతీ సరిహద్దు గ్రామాల నుండి ఒరిస్సా బోర్డర్ వరకు తారు రోడ్డును నిర్మాణాలు చేపట్టి కనీస కాలపరిమితి చెల్లక ముందే తారు రోడ్డు పెచ్చులు పెచ్చులుగా ఊడి, ఎక్కడ బడితే అక్కడ గుంతలు ఏర్పడి రోడ్డు తీవ్రంగా ధ్వంసమైంది. అప్పటి ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణానికి సుమారు అంచనా విలువ 1321.20 లక్షలతో దాదాపు 19 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణాలు చేపట్టిన గుత్తేదారుడు ప్రభుత్వ నియమ నిబంధనాలను పూర్తిగా ఉల్లంఘించి , ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం వల్లే ఏఓబి కనెక్టింగ్ తారు రోడ్డు ధ్వంసమైందని ఆ ప్రాంత ప్రజలు ఆందోళనతో వ్యక్తం చేశారు.

ఆదివాసి మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులు బూసిపుట్టు వారపు సంతలో వెళ్ళి నిత్యవసర సరుకులు తెచ్చుకోనేందుకు వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కుమ్మడ, బూసి పుట్టు, జామి గూడా, గిన్నెలకోట గ్రామపంచాయతీ ప్రజలు పెదబయలు, ముంచంగిపుట్టు మండల కేంద్రాల్లో వచ్చి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి అవసరతలు తీర్చుకునేందుకు అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారు. అత్యంత మారుమూల ప్రాంత గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురైన వారిని, గర్భిణీ బాలింతలను అత్యవసర వైద్య సేవలకు తరలించేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నామని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల పరిమితి చెల్లక మునుపే ధ్వంసమైన తారు రోడ్డును మెయింటినెన్స్ నిధులు తక్షణమే కేటాయించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని లేనిపక్షంలో ప్రజలు ఏకమై జిల్లా కలెక్టర్ ఐటీడీఏ,కార్యాలయలు ముట్టడి చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధ్వంసం అయిన తారు రోడ్డును చేసేందుకు గుత్తేదారుడు నెలలు తరబడి కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి మెయింటినెన్స్ నిధులతో రోడ్డు మరమ్మతులు చేపట్టి ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుకు అనుసంధానం చేసి ప్రజాల రాకపోకల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకత జోడించే సంస్కరణల దిశగా అడుగులు





● రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జనవరి 21:** రాష్ట్రంలో పాఠశాల విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఫలవంతమయ్యే సూచనలతో ముందుకు రావాలని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయ రామరాజు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో పాఠశాలల బలోపేతం అంశంపై రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయ రామరాజు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా విద్యా శాఖ అధికారులు, ఎంఈవోలు, క్లస్టర్ హెచ్ఎం లతో జోనల్ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ జోనల్ స్థాయి వర్క్‌షాప్ లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్.షాన్ మోహన్, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, మునిసిపల్ కమీషనర్ కేతన గార్గ్, పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి.నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని జిల్లా, డివిజన్, మండల క్లస్టర్ స్థాయి మానవ వనరుల అధికారులకు శిక్షణతో కూడిన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా మానవ వనరులు విభాగంలో భాగస్వామ్యం అయిన మేధావి వర్గంతో అవగాహనతో కూడిన శిక్షణా కార్యక్రమాలను చేపట్టామన్నారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 6, 7, 8 విద్యార్థులు వున్న చోట విద్యార్థుల సంఖ్యను బట్టి ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చెయ్యాలన్నారు. ప్రతి గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తప్పని సరిగా వుండాలన్నారు. ఈ మేరకు ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికి జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రమేయం చాలా అవసరం అన్నారు. అందుకు అనుగుణంగా ఆయా సమన్వయ శాఖల అధికారులతో వర్క్‌షాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత జోడించే సంస్కరణల దిశగా అడుగులు వేయడం ముఖ్యం ఉద్దేశ్యం అన్నారు. నూతన ప్రతిపాదిత విధానంలో విద్యార్థుల సంఖ్యను బట్టి సాటిలైట్ పౌండేషన్, ఫౌండేషన్, మోడల్ ప్రైమరీ, బేసిక్ ప్రైమరీ, హైస్కూల్, హైస్కూల్ గా పాఠశాలల ఉన్నతి కరణ చేయడం కోసం జిల్లాలలో క్లస్టర్లు ఏర్పాటు, ఒక్కో క్లస్టర్ పరిధిలో 15 నుంచి 25 పాఠశాలలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీటిలో చేపట్టాల్సిన మార్పులు, చేర్పులపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు క్లస్టర్ మండల, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసామన్నారు. వారి అభిప్రాయాలను సమీకరించి ఒక సమగ్ర అధ్యయన నివేదిక రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లేదా మున్సిపల్ వార్డులో మోడల్ ప్రాథమిక పాఠశాలను గుర్తించడానికి, పాఠశాలల పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు, క్లస్టర్ స్థాయి, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా పాఠశాల సామర్థ్యం, సహజ సంప్రదింపుల సమగ్ర అధ్యయనం ఆధారంగా గుర్తింపు ప్రక్రియ జరగాలన్నారు. ఇందులో జిల్లా పాఠశాల విద్యాధికారి, డిప్యూటి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఇతర అనుబంధ శాఖల అధికారులు అభిప్రాయాలను సమీకరించనున్నట్లు పేర్కొన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాల్య సంరక్షణ, విద్య సజావుగా ఉండేలా, ఉమ్మడి అంగన్వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలతో అనుసంధానించడం గాని లేదా సమీపంలోని అంగన్వాడీ కేంద్రాలను మార్చడం ద్వారా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం, ఆమేరకు సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా విధానం మరింత సమర్థవంతంగా, పటిష్ట స్థితిలో ఉంచేలా ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా ఆయన పేర్కొన్నారు. ఈ జోనల్ స్థాయి వర్క్‌షాప్ లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్.షాన్ మోహన్, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, మునిసిపల్ కమీషనర్ కేతన గార్గ్, పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి.నాగమణి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రంపచోడవరం రెవిన్యూ డివిజన్ విద్యా శాఖ అధికారులు, డిప్యూటి డిఈవోలు, ఎంఈవోలు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు పంచాయతీలో పశు వైద్య శిబిరం ఏర్పాటు





**కొవ్వూరు, పెన్ పవర్, జనవరి 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం మంగళవారం కొవ్వూరు మండలంలోని మద్దూరు పంచాయతీలో నిర్వహించారు. ఈ శిబిరంలో జిల్లా వైద్యాధికారి టి.శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి కే.ఎస్.వి.చంద్రమౌళి లేగ దూడలకు, పాడి పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులకు, చూడు కట్టకపోవడం వంటి సమస్యలకు చికిత్సలు అందించారు. నట్టల నివారణ మందులు లేగ దూడలతో పాటు పాడి పశువులకు వేయాలని, పాడి పశువుల్లో పాల ఉత్పత్తి, చూడు కట్టే శాతం పెరుగుతుందని సూచించారు. సుమారు 70 పశువులకు వివిధ రకాల జబ్బులకు చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పులూరి రాజేంద్ర ముని ప్రసాద్(బాబ్జి), పశు సంవర్ధక సహాయకులు ఎం.ప్రేమ్ కుమార్, ఎం.నాగేంద్రబాబు, పి.స్వప్న, వినయ్, జానీ భాష తదితరులు పాల్గొన్నారు.

## మీలోని అమ్మానాన్నలను చూసుకుంటున్నా



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 21:** అనాధాశ్రమంలోనీ ఉంటున్న వృద్ధులను మీలోనీ మా అమ్మానాన్నలను చూసుకుంటున్న అని మానవత్వం చాటుకున్న మహోనీయుడు పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట గ్రామంలో అమ్మ సదన సేవ సంస్థ వృద్ధాశ్రమానికి తన వంతు సహాయంగా బియ్యం, బట్టలు, వసతిగృహానికి ఉపయోగపడే వస్తువులు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా మా తల్లిదండ్రులు జ్ఞాపకార్థంగా వృద్ధులకు తన వంతు సేవ చేస్తూ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. మీకు సేవ చేస్తే మా తల్లిదండ్రులకు చేసినట్లుగా భావిస్తున్నానని అన్నారు . ఈ వృద్ధాశ్రమం తెలంగాణలో ఉన్న కానీ పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి ఆశ్రమానికి మంచి భవిష్యత్తు ఉండేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఆశ్రమం నిర్వహకురాలు, వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి - ఎంపీడీఓ రాజు




**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 21:** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అధికారులంతా ప్రజాప్రతినిధులతో కలిసి కూలంకషంగా చర్చించుకుని పనిచేయాలని ఎంపీడీవో, ఇంచార్జ్ డిఎల్పిఓ ఏ.రాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన ఎంపీడీవో రాజు ఆధ్వర్యంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ముందుగా వివిధ శాఖల నుంచి జరిగిన జరగబోయే పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు కనుగొన్నారు. ఇందులో భాగంగా పలువురు ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవో రాజు జరుగుతున్న విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు. అలాగే తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు మాట్లాడుతూ జొన్నాడ రెవెన్యూ పరిధిలోగల భూములను భూ రీ సర్వే చేయడం జరుగుతుందని, బాధ్యతాయుతంగా వాటిని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, సర్పంచులు సంగీత సుభాష్, లంక వరప్రసాద్, కట్టా శ్రీనివాసరావు,తమ్మన శ్రీనివాస్, నాతి లావణ్య,దంగేటి చంద్రకళ,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జనవరి 21:** మంగళవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం 2025 లో భాగంగా జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్ వారి సూచనల మేరకు రాజమహేంద్రవరం గోదావరి గట్టున గల పి.వి.నరసింహరావు పార్కు ఎదురుగా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహనా కల్పించారు. రవాణా, రవాణేతర వాహన యజమానులకు, డ్రైవర్లకు, ప్రజలకు రోడ్డు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించి వివిధ రకముల ఆటోలు, వివిధ రకముల వాహనములపై రోడ్డు భద్రతను సూచించు పోస్టర్లు అతికించినారు. ఈ కార్యక్రమములో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సిహెచ్.సంపత్ కుమార్, ఎమ్.రవికుమార్, జి.రాంనారాయన్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కె.చైతన్య సుమా, పి.వి.వి.సాయి కుమార్, వాహనదారులు హాజరయ్యారు.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 21:** జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈ మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది. ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, మాదారపు వీరబాబు, కాకిలేటి బాబ్జి, అంకం ఓం, గంధం శ్రీనివాస్, సత్తి సోమరాజు, తుమ్మల ఫణీంద్ర, తుమ్మల మనోజ్ పాల్గొన్నారు.

## పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 21:** పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎలమంచిలి పూర్ణ రేఖ.

రాజమండ్రి కొంతమూరుకు చెందిన ఎలమంచిలి పూర్ణ రేఖ, 24 సం,చదువు పూర్తయి ఉద్యోగ అవకాశాల కోసం వేచి చూస్తున్న పూర్ణ బొమ్మూరులో రైట్ కాలేజీ లో డిప్లమా చేసే సమయంలో, అదే కాలేజీలో మాస్టారుగా పనిచేస్తున్న ఆత్రేయపురం మండలం,వేలిచేరు గ్రామానికి చెందిన చీల్ సురేష్ కుమార్ పరిచయం అవడంతో సురేష్ కుమార్ వివాహం చేసుకుంటానని నమ్మించి పూర్ణ ను పలుమార్లు అత్యాచారం చేశాడు. ఆ తర్వాత కొంతకాలం జాప్యం చేయగా, మంగళ వారం పూర్ణ సురేష్ కుమార్ ని పెళ్లి ప్రస్తావని తేవగా, సురేష్ కుమార్ నాకు పెళ్లి అయినది నీవు ఏమి చేసుకుంటావో చేసుకుని చెప్పగా, పూర్ణ ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు పై ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము అత్యాచారం కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు మందులు పంపిణీ



**గోకవరం పెన్ పవర్ జనవరి 21 :** మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో మంగళవారం పశుఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి పశువులకు నట్టల నివారణ మందులు,గర్భనిర్ధారణ పరీక్షలు,గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించి అవసరమైన మందులను రైతులకు అందజేశారు. ఈ శిబిరానికి నలభైఐదు మంది రైతులు ఏభైఐదు పశువులను,నూట ఏభైఐదు మేకలను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ,ఆకులకాశీ, గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిట్టా అరుణ్, పశుసంవర్ధక అసిస్టెంట్లు జి సురేష్,ఎం శ్రీనివాస్,జి వీరబాబు,ఎన్ శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

## కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా అడబాల సత్యనారాయణ





**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,21** డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా సీనియర్ నాయకులు అడబాల సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు అమలాపురం బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశం లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎన్నికల అధికారి పాకా సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఎన్నికల అధికారి పెద్దిరెడ్డి రవికిరణ్, ఎన్నికల పరిశీలకులు ఏపీఆర్ చౌదరి పాల్గొని జిల్లా అధ్యక్షులుగా అడబాల సత్యనారాయణ ఎన్నికైనట్లు ప్రకటించారు. దీంతో పార్టీ శ్రేణులు,ఆడబాల మద్దతుదారులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం నల్ల వంతెన వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. బీజేపీ లో కీలక పాత్ర పోషించే జాతీయ నాయకులు నల్లా పవన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా ,రాష్ట్ర నాయకులు తమలంపూడి రామ కృష్ణా రెడ్డి అడబాల నియామకం పై క్షేత్ర స్థాయిలో చక్రం తిప్పారనే మాటలు వినిపిస్తున్నాయి. అనంతరం పలువురు బీజేపీ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటర్నింగ్ అధికారులు మాలే శ్రీనివాస్ నగేష్, చాట్రాతి రాంబాబు, పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ, రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ సెల్ కన్వీనర్ ఆకుల వీరబాబు,, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకురుమెల్లి శ్రీనివాస్, గనిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు అయ్యల భాస్కరరావు, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు యనమదల రాజ్యలక్ష్మి, మన్ కి బాత్ రాష్ట్ర కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు అరిగెల నాని, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు గోకర కొండ గంగన్నస్వామి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలకమర్రి కస్తూరి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేగి వెంకటేశ్వరరావు, ఎస్సీ మోర్చా నాయకులు దాకే వెంకట్రావు, బీజేపీ సీనియర్ నాయకులు యనమదల వెంకటరమణ, కనకాల దొరబాబు, మోకా ఆదిలక్ష్మి, చొల్లంగి త్రినాథ్, సలాది నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# లోకేశ్ కు డిప్యూటీ సీఎం డిమాండ్ నష్టనివారణ చర్యల్లో టీడీపీ అధిష్టానం



**విజయవాడ, జనవరి 21, పెన్ పవర్:** మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం హోదా కల్పించాలని టీడీపీ నేతల నుంచి వస్తోన్న డిమాండ్లపై పార్టీ అధిష్టానం కీలక ఆదేశాలు జారీ చేసింది. డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ మాట్లాడొద్దని పార్టీ నేతలను ఆదేశించింది. ఈ అంశంపై ఎవరూ మీడియా ముందు బహిరంగ ప్రకటనలు చేయొద్దని సూచించింది. ఏ నిర్ణయమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుంటారని ప్రకటించింది. వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దవద్దని ప్రకటనలో పేర్కొంది.సీఎం చంద్రబాబు వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు పర్యటనలో...కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని ప్రతిపాదించారు. ఆయన ప్రతిపాదనను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మద్దతు పలికారు. లోకేశ్ కు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అనంతరం పలువురు నేతలు ఈ అంశంపై బహిరంగంగా మాట్లాడారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎంను చేయాలని బహిరంగ వ్యాఖ్యలు చేశారు.టీడీపీ నేతలు ఒక్కొక్కరిగా బహిరంగ ప్రకటన చేస్తుండడంతో అధిష్టానం అలర్ట్ అయ్యింది. ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు వారు చెప్పడం సరికాదని టీడీపీ అధిష్టానం భావించింది. ఇలాంటి సున్నితమైన అంశాలపై కూటమి నేతలు కూర్చొని చర్చించి నిర్ణయం తీసుకుంటారని స్పష్టత ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ నేతలను ఆదేశించింది.టీడీపీ నేతల డిమాండ్లకు జనసేన నేతలు కౌంటర్ గా స్పందించారు. పవన్ కల్యాణ్ ను సీఎంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని జనసేన నేతలు స్వరం పెంచారు. తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఈ అంశంపై స్పందించారు. తమ దృష్టిలో మెగా బ్రదర్స్ అంటే ముగ్గురు కాదని చంద్రబాబుతో కలిపి నలుగురు అనుకుంటున్నామన్నారు. లోకేశ్ ను డిప్యూటీ పదవిలో చూడాలని టీడీపీ కేడర్ కోరుకోవడంలో తప్పులేదని అన్నారు. అలాగే తాము పవన్ కల్యాణ్ ను సీఎంగా చూడాలని పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని చెప్పారు."పవన్ కల్యాణ్ ను సీఎం చూడాలని బడుగు బలహీన వర్గాలు కోరుకుంటున్నాయి. సీఎం, డిప్యూటీ సీఎం పదవుల విషయంలో ఎన్నికల ముందు అధినేతలు ఎలాంటి ఒప్పందంతో ఎన్నికలకు వెళ్లారో అదే కొనగిస్తే మంచిది. అనవసరంగా వైసీపీ నేతల మాటలకు ఊపిరి పోయకండి. వైసీపీలో కొంతమంది జేబులో మైకులు వేసుకుని తిరుగుతున్నారు. వాళ్లకు అవకాశం ఇవ్వవద్దు. పేర్ని నాని, రోజా జేబులో మైకులు వేసుకొని తిరుగుతున్నారు" - జనసేన నేత కిరణ్ రాయల్వివాదం ముదురుతుండడంతో టీడీపీ అధిష్టానం కల్పించుకుంది. డిప్యూటీ సీఎం వ్యవహారంపై ఎవరూ బహిరంగ ప్రకటన చేయొద్దని సూచించింది. ఏదైన ఉంటే కూటమి పార్టీలు కూర్చొని మాట్లాడుకుంటాయని పేర్కొంది. వ్యక్తిగత అభిప్రాయాన్ని పార్టీపై రుద్దవద్దని కోరింది. టీడీపీ అధిష్టానం ప్రకటనతో డిప్యూటీ సీఎం వివాదానికి ఫుల్ స్టాప్ పడుతుందో లేదో చూడాలి.

ఫ్యూచర్ సీఎం అంటూ భరత్ కామెంట్స్

ఏపీలో పదవుల కోసం కొట్లాట మొదలైంది. డిప్యూటీ సీఎం హోదా కోసం మొదలైన ఫైట్...ఇప్పుడు సీఎం స్థాయికి చేరింది. లోకేశ్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాల్సిందే అంటూ టీడీపీ నేతలు, మంత్రులు గట్టిగానే డిమాండ్ చేస్తున్నారు. పార్టీలో ఎవరికి నచ్చినా నచ్చకపోయినా లోకేశ్ భవిష్యత్ సీఎం అంటూ ప్రకటించేస్తున్నారు. వ్యక్తిగత ప్రకటనలను పార్టీపై రుద్దొద్దని అధిష్టానం ప్రకటన వచ్చిన గంటల వ్యవధిలోనే మంత్రి టీజీ భరత్ సంచలన ప్రకటన చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందంతో దావోస్ వెళ్లిన మంత్రి టీజీ భరత్ లోకేశే భవిష్యత్ సీఎం

అంటూ ప్రకటన చేశారు. దీంతో ఇప్పుడు లోకేశ్ డిప్యూటీ సీఎం చర్చ నుంచి సీఎంకు టర్న్ అయ్యింది.దావోస్ లో తెలుగు పారిశ్రామికవేత్తల సదస్సుల్లో మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ...ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా భవిష్యత్ ముఖ్యమంత్రి లోకేశ్ అంటూ కుండబద్దలు కొట్టారు. "175 ఎమ్మెల్యేలు, 25 మంది లోక్ సభ ఎంపీలు, రాజ్యసభ ఎంపీల్లో స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి చదివిన వాళ్లు ఎవరూ లేరు ఒక్క లోకేశ్ తప్ప. లోకేశ్ చాలా ఉన్నత చదువులు చదివారు. ఆయనకు ఎప్పుడు ఏం చేయాలో పూర్తిగా తెలుసు. ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా టీడీపీకి ఫ్యూచర్ లోకేశ్. కాబోయే ముఖ్యమంత్రి లోకేశ్" అని మంత్రి టీజీ భరత్ అన్నారు.

# వీఆర్ఎస్ బాటలో స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్

**విశాఖపట్టణం, జనవరి 21, పెన్ పవర్:** వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ బాటపట్టారు. ఇప్పటికే 460 మంది ఉద్యోగులు వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నారు. ఈనెల 31 వరకు గడువుండటంతో మరికొంత మంది ఉద్యోగులు వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకునే అవకాశం ఉంది. దీంతో స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగుల సంఖ్య తగ్గుతోంది.రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం, కేంద్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని చెబుతున్నాయి. స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,444 కోట్లు కేటాయించామని, తద్వారా ప్రైవేటీకరణ ఆగుతుందని చెబుతున్నాయి. అయితే వీఆర్ఎస్ పథకాన్ని అమలు చేయడంపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే దాదాపు ఏడేళ్లుగా పోస్టులు భర్తీ కాక దాదాపు ఏడు నుంచి ఎనిమిది వేల ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 1,218 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందుతున్నారు. దీంతో ఆ 1,218 పోస్టులు ఖాళీ కానున్నాయి. 2018 నుంచి ఇప్పటి వరకు పోస్టుల భర్తీ జరగలేదు. దీంతో 2018 నాటికి ఉద్యోగుల దాదాపుగా 16,000 ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 12,332కి తగ్గింది. వీఆర్ఎస్ వల్ల ఆ సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉంది.2026 జనవరి తరువాత కూడా సర్వీసు ఉన్న ఉద్యోగులకు వీఆర్ఎస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈనెల 15న ప్రారంభమైన వీఆర్ఎస్‌కు దాఖలు చేసే ప్రక్రియ ఈనెల 31 వరకు కొనసాగనుంది. ఇప్పటి వరకు 12,332 మంది ఉద్యోగుల్లో 2,950 ఎగ్జిక్యూటివ్, 9,382 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో గత నాలుగు రోజుల్లో 460 మంది వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నారు. వీరిలో 208 మంది ఎగ్జిక్యూటివ్, 252 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఉన్నారు. ఈ వీఆర్ఎస్ పథకానికి రూ.500 కోట్లను కేంద్ర ప్రభుత్వం ప్రటించిందని వైజాగ్ స్టీల్ యాజమాన్యం చెబుతోంది.ఈ వీఆర్ఎస్ పథకంతో ఉద్యోగుల తగ్గుదలకు కారణం అవుతోంది. ఇప్పటికే భర్తీకాని భారీస్తాయిలో ఖాళీలు, మరోవైపు కాంట్రాక్ట్ ఉద్యోగులు రెన్యువల్ చేయకపోవడంతో ఉద్యోగుల కొరత ఏర్పడుతోంది. ఇప్పటికే 4,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల్లో 800 మందికి రెన్యువల్ చేయలేదు. దీంతో వారు పనిలో లేరు. ఇలా సిబ్బంది కొరత ఏర్పడితే స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం పడుతోంది. ప్రస్తుతం రెండు ఫర్నేస్‌ల ద్వారా మాత్రమే స్టీల్ ఉత్పత్తి చేస్తోన్నారు. మూడో ఫర్నేస్ ఆగష్టు నాటికి అందుబాటులోకి వస్తోందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ చెబుతున్నారు.అయితే మూడు ఫర్నేసులు ఉత్పత్తిలో పాల్గొనాలంటే, ఎక్కువ మంది ఉద్యోగులు, సిబ్బంది అవసరం అవుతారు. ప్రస్తుతం రోజుకు రెండు ఫర్నేసులు 15 వేల టన్నుల స్టీల్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. వాస్తవానికి రెండు ఫర్నేసులు సామర్థ్యం రోజుకు 14 వేల టన్నుల స్టీల్ ఉత్పత్తి మాత్రమే. కానీ ఉద్యోగులు, కార్మికులు కష్టంతో అధనంగా మరో 1,000 టన్నుల స్టీల్ ఉత్పత్తి జరుగుతోందని కార్మిక సంఘ నేత ప్రసాద్ తెలిపారు.లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, ఎల్‌టీఏలు నిలిపివేయడంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు అధికారులకు ఆరు శాతం పెర్క్స్ తొలగించగా, కార్మికులకు హెచ్ఆర్ఏ నిలిపివేశారు. ఉక్కు క్వార్టర్ల నివాసులకు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఇంత ఆర్థిక భార వేసినప్పటికీ జీతమైనా సరిగా వస్తుందా? అంటే అదీ లేదు. గత నాలుగు నెలలుగా యాజమాన్యం ఉద్యోగులకు 250 శాతం జీతం పెండింగ్‌లో పెట్టింది. పీఎఫ్ ట్రస్ట్, ఎస్ఏబీఎఫ్ ట్రస్ట్, త్రిఫ్ట్ సొసైటీలకు సుమారు రూ.1,000 కోట్లు బకాయిలు పడింది.మరోవైపు ఈ ఏడాది నుంచి రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సక్రమంగా చెల్లించటం లేదు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల్లో భయం, అభద్రతాభావం పెరిగింది. దీంతో వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నవారి సంఖ్య పెరుగుతోంది. అయితే మొదటి రెండు రోజులు దాఖలు చేసుకున్న వారి సంఖ్యతో పోల్చితే, పునరుద్ధరణ ప్యాకేజీ రూ.11,444 కోట్లు ప్రకటించిన తరువాత కొద్దిమేర తగ్గింది. అంతేతప్ప వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకునేవారు మాత్రం ఆగడం లేదు. దీంతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.మరోవైపు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.11,444 కోట్లను కూడా ఎలా ఖర్చు చేస్తారనేదానిపై ఉద్యోగుల్లో, కార్మికుల్లో అనేక సందేహాలు ఉన్నాయి. ఇప్పటికే ఎన్ఎండీసీకి 1,500 ఎకరాలను కుదవపెట్టడంతో వచ్చిన సుమారు రూ.2,250 కోట్లు, స్టీల్‌ప్లాంట్ భూమి అమ్మగా వచ్చిన రూ.260 కోట్లను యాజమాన్యం ఏం చేసిందో, ఎలా ఖర్చు చేసిందో అర్థం కావటం లేదని కార్మిక సంఘం నేతలు పేర్కొంటున్నారు. ఈ రూ.11,444 కోట్లు కూడా అలాగే దేనికిపడితే దానికి ఖర్చు చేస్తే, దానివల్ల స్టీల్‌ప్లాంట్‌కు ఉపయోగమేమీ ఉండదని అభిప్రాయ పడుతోన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.11,444 కోట్లు ఉపసమనం మాత్రమేనని, అంతేతప్ప ఇది పరిష్కారం కాదని సీఐటీయూ నేత సీహెచ్ నర్సింగరావు పేర్కొన్నారు. తాము మొదటి నుంచి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తోన్నామని తెలిపారు. ఆ రెండు జరగకుండా ఇంకా ఏదీ చేసినా అది శాశ్వత పరిష్కారం కాదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ రెండు అంశాలపై మౌనం దాల్చుతున్నాయి. పైగా ఉద్యోగుల కొరత సృష్టించేందుకు వీఆర్ఎస్ పెట్టారని, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలనుకుంటే వీఆర్ఎస్‌ను ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు.

# వారసుల సక్సెస్ రేటు ఎంత...

**విజయవాడ, జనవరి 21, పెన్ పవర్:** రాజకీయ పార్టీలు వారసులకు పగ్గాలు అప్పగించడం పరిపాటి. ప్రధానంగా ప్రాంతీయ పార్టీల్లో వారసులదే పార్టీలో ఆధిపత్యం.తండ్రులు, తాతలు స్థాపించిన పార్టీలను వీరు సక్రమంగా జనంలోకి తీసుకెళ్లి సక్సెస్ అవుతున్నారా? లేదా? అంటే సక్సెస్ రేటు మాత్రం తక్కువగానే ఉందని చెప్పాలి. దేశ వ్యాప్తంగా అనేక మంది ప్రాంతీయ పార్టీలను నెలకొల్పి తమ రాష్ట్రాల్లో అధికారాల్లోకి తెచ్చారు. కానీ వారసుల టైం వచ్చేసరికి మాత్రం పార్టీ వ్యవహారం మాత్రం తలకిందులవుతుంది. ఎక్కువ శాతం ఓటములు వారి ఖాతాల్లో పడుతున్నాయి. దీంతో వారసులు పార్టీని సక్రమంగా నడపలేకపోతున్నారని, తండ్రులే బెటర్ అన్న కామెంట్స్ పొలిటికల్ పార్టీల్లో ఉన్నాయి.. ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీని ములాయం సింగ్ యాదవ్ నుంచి పగ్గాలు అందుకున్న తర్వాత అధికారంలోకి ఒకసారి మాత్రమే అఖిలేష్ యాదవ్ పార్టీని తీసుకు రాగలిగారు. ఎక్కువ సార్లు ఓటమి చవి చూశారు. తన తండ్రి స్థాపించిన పార్టీని సక్రమంగా నడపలేకపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక బీహార్ లోనూ లాలూ ప్రసాద్ యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్ నేతృత్వంలో పార్టీని అధికారంలోకి తేగలిగారు. పలుమార్లు ముఖ్యమంత్రిగా కూడా ఆయన చేశారు. కానీ ఆయన తనయుడు తేజస్వి యాదవ్ చేతుల్లోకి వచ్చిన తర్వాత అది పూర్తిగా ఓటమి అంచునే తిరుగుతూ ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీని తీసుకుంటే ఇందిరాగాంధీ పరావాలేదనిపించారు. తర్వాత రాహుల్ గాంధీ ఒకేలా పార్టీని విజయం

వైపు నడిపించారు. తర్వాత వారసురాలిగా సోనియా గాంధీ కూడా రెండు సార్లు అధికారంలోకి తేగలిగారు. తర్వాత రాహుల్ గాంధీ నేతృత్వంలో రెండుసార్లు పార్టీ ఓటమి పాలయ్యింది. దక్షిణాది రాష్ట్రాల్లో... మహారాష్ట్రలో శివసేన కూడా అంతే. బాల్ థాక్రే ఉన్న సమయంలో ఒక ఊపు ఊపిన శివసేన నేడు వారసుడు ఉద్ధవ్ థాక్రే హయాం వచ్చేసరికి డీలా పడింది. రేపు ఆయన వారసుడు ఆదిత్య థాక్రే ఏ మేరకు పార్టీని నడుపుతాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క ఒడిశాలో మాత్రమే తన తండ్రి స్థాపించిన పార్టీని ఐదు సార్లు అధికారంలోకి నవీన్ పట్నాయక్ తేగలిగారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అలాగే కరుణానిధిని లెగసీని స్టాలిన్ ఒకసారి అందుకున్నారు. రెండోసారి ఆయన పార్టీని అధికారంలోకి తెస్తారా? అన్నది చూడాల్సి ఉంది. కర్ణాటకలోనూ దేవెగౌడ పలుమార్లు అధికారంలోకి తెచ్చిన జేడీయూను ఆయన తనయుడు కుమారస్వామి పార్టీని అధోగతి పాల్జేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఏతా వాతా తేలిందేంటంటే దేశంలో అన్ని రాష్ట్రాల్లో వారసులను జనం పెద్దగా ఆదరించలేదు. తెలుగు రాష్ట్రాల్లో... ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఎన్టీఆర్ వారసులు ఎవరూ రాజకీయాల్లోకి రాకపోయినా ఆయన వారసుడిగా చంద్రబాబు నాలుగుసార్లు అధికారంలోకి తెచ్చారు. అదే తన తండ్రి పేరు మీద అన్న తెలుగుదేశం పార్టీ పెట్టి ఎన్టీఆర్ తనయుడు హరికృష్ణ నెగ్గుకురాలేకపోయారు. ఇక కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు పార్టీని అధికారంలోకి తేగలిగారు. ఆయన కుమారుడు జగన్ రెండుసార్లు ఓటమి పాలయి, ఒకసారి అధికారంలోకి తేగలిగారు. వైఎస్ కుమార్తె షర్మిల అయితే పార్టీ పెట్టడం, విలీనం చేయడం కూడా జరిగిపోయాయి. ఇక తాజాగా లోకేష్ కు కూడా ప్రమోషన్ ఇవ్వాలని, ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇవ్వాలని వినిపిస్తున్న డిమాండ్ కూడా సీనియర్ నేతలు చేస్తుండటంతో వారసుల సక్సెస్ రేటుపై చర్చ జరుగుతుంది. వారసులు ఎక్కువగా రాజకీయంగా విఫలమవుతున్నారన్నదే పొలిటికల్ ఫిగర్స్ చెబుతుండగా, సీనియర్ నేతలు మాత్రం అవేమీ పట్టించుకోకుండా ప్రాపకం కోసం ప్రయత్నిస్తున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.


# కాక రేపుతున్న అమిత్ షా టూర్

**విజయవాడ, జనవరి 21, పెన్ పవర్:** ఏపీలో అమిత్ షా పర్యటన సాగింది.. ముగిసింది. కానీ ఆ పర్యటన తాలూకు నీడలు మాత్రం కాక రేపుతున్నాయి. ఒకే నెలలో పీఎం మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సాగింది. దీని వెనుక పెద్ద కథే ఉందని వైసీపీ విస్తృత ప్రచారం చేస్తోంది. పీఎం పర్యటన ఏమో కానీ, అమిత్ షా పర్యటన గురించి మాత్రం పలు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి.ఏపీ పర్యటన నిమిత్తం అమిత్ షా వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సంధర్భంగా ముందుగా సీఎం చంద్రబాబు ఇంటికి ఆయన వెళ్లారు. అక్కడ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఇద్దరు కూడ ఉన్నారు. వీరితో అమిత్ షా చర్చలు గోప్యంగా సాగినా, బయట మాత్రం ప్రచారం వాడివేడిగా జరిగిందంటూ సాగుతోంది. లోకేష్ పై ఫిర్యాదులు వచ్చాయని, పవన్ కళ్యాణ్ కు సముచిత స్థానం ఉండాల్సిందేనని అమిత్ షా తెగేసి చెప్పినట్లు ప్రచారంలో ఉంది. ఈ ప్రచారం సాగిస్తున్నది కూడ ఎవరో కాదు సాక్షాత్తు వైసీపీ నేతలేమాజీ మంత్రి అంబటి రాంబాబు ఇదే విషయంపై మాట్లాడారు. అసలు జరిగిన విషయాన్ని వదిలి, టీడీపీ ఏవేవో ప్రచారం సాగిస్తుందన్నారు. అంతేకాదు లోకేష్ ను కంట్రోల్ చేయండని అమిత్ షా చెప్పినట్లు తనకు తెలిసిందంటూ అంబటి చెప్పడం విశేషం. అయితే ఇదే విషయంపై టీడీపీ మరో ప్రచారం సాగిస్తోంది. మాజీ సీఎం జగన్ ఆస్తుల గురించి అమిత్ షా అడిగినట్లు, ఇప్పుడు జగన్ ఏం చేస్తున్నారని అడిగారని సోషల్ మీడియా వేదికగా ముమ్మర ప్రచారం జరుగుతోంది.అమిత్ షా మాత్రం కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తే, వైసీపీ మాత్రం భిన్నరీతిలో ప్రచారం సాగించడంపై టీడీపీ వాటిని తిప్పికొట్టేందుకు శ్రమిస్తోందని చెప్పవచ్చు. అక్కడ భేటీ రహస్యంగా సాగితే ఈ ప్రచారాలు మాత్రం పెద్ద తలనొప్పులు తెస్తున్నాయట టీడీపీకి. అలాగే తిరుమల వరుస ఘటనల గురించి కూడ, అమిత్ షా ఆరా తీయడం అందరికీ తెల్సిన విషయమే. ఏదిఏమైనా అమిత్ షా పర్యటన అనంతరం లోకేష్ గురించి ఆగ్రహం అంటూ వైసీపీ, జగన్ గురించి ఆరా తీశారని టీడీపీ ప్రచారం సాగిస్తుండగా, అసలు విషయం మాత్రం అక్కడ భేటీలో పాల్గొన్న వారికే ఎరుక. దీనితో నారా లోకేష్, జగన్ ఇద్దరూ అమిత్ షా టూర్ టెన్షన్ లో ఉన్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం ఊపందుకుంది.

# తెరపైకి మళ్లీ నామినేటెడ్ పదవులు

**ఒంగోలు, జనవరి 21, పెన్ పవర్:** ఏపీలో నామినేటెడ్ పదవులు మళ్లీ తెరపైకి వచ్చాయి. నామినేటెడ్ పదవులను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్టీ క్యాడర్ కూడ అదే తరహాలో త్వరగా పదవులను భర్తీ చేయాలని కోరుకుంటున్నారు. ఈ దశలో సీఎం చంద్రబాబు తన నివాసంలో పార్టీ ప్రధాన నాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అసలు చర్చ ఎలా సాగిందంటే..రాష్ట్రంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ క్యాడర్ ఉత్సాహంగా ఉంది. అంతేకాదు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు కూడ ఆయా జిల్లాల అద్యక్షులను, మంత్రులను, ఎమ్మెల్యేలను, నాయకులను, కార్యకర్తలను అభినందిస్తూ ట్వీట్ కూడ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 1,00,52,598 దాటడం ఎంతో గర్వకారణమని, రాజకీయ పార్టీల సభ్యత్వ నమోదులో ఇదో గొప్ప రికార్డుగా చంద్రబాబు అన్నారుకార్యకర్తల కష్టమే ఈ ఫలితం. కోటి మంది పసుపు సైన్యంతో పార్టీని తీర్చిదిద్దిన కార్యకర్తే పార్టీకి అధినేత. కార్యకర్తల పార్టీగా దినదిన ప్రవర్ధమానమై తెలుగుదేశం వర్ధిల్లుతోందని, ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న నారా లోకేష్ ను ప్రత్యేకంగా చంద్రబాబు అభినందించారు.అయితే ఏపీ కేబినెట్ భేటీ అనంతరం ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ మంత్రులు, ఎంపీలు, జోనల్ కోఆర్డినేటర్లతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. 7 నెలల పాలనా వ్యవహారాలు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులు, పెట్టుబడులు, పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, మెంబర్‌షిప్ కార్యక్రమం, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజా స్పందన వంటి అంశాలపై నేతలతో చర్చించారు. అలాగే నామినేటెడ్ పదవుల భర్తీపై సైతం సుధీర్ఘ చర్చ సాగింది.సాధ్యమైనంత త్వరగా వాటిని భర్తీ చేస్తామని, పార్టీని నమ్ముకున్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదంటూ చంద్రబాబు హామీ ఇచ్చారట. మంత్రులు, ఎంపీలు ఎప్పటికప్పుడు కార్యకర్తలను సమన్వయం చేసుకునే దిశగా కార్యాచరణ తయారీకి కూడ సిద్ధం కావాలని చంద్రబాబు సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు జనంలోకి తీసుకువెళ్లే విధంగా మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కాగా త్వరలోనే నామినేటెడ్ పదవులను భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తుండగా, ఆశావాహుల్లో మళ్లీ ఆశలు పుంజుకున్నాయి. అంతేకాకుండా జనసేన పార్టీలో సైతం నామినేటెడ్ పదవులు ఆశించేవారు కూడ తమ ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

# నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు వర్ధంతి నేడు



**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

అక్కినేని నాగేశ్వరరావు తెలుగు నటుడు, నిర్మాత. వరి చేలలో నుండి, నాటకరంగం ద్వారా కళారంగం లోకి వచ్చిన వ్యక్తి. తెలుగు సినిమా తొలినాళ్ళ అగ్రనాయకులలో ఒకడు. నాటకాలలో స్త్రీ పాత్రల ద్వారా ప్రాముఖ్యత పొందాడు. అతడు నాస్తికుడు. ప్రముఖ చిత్రనిర్మాత ఘంటసాల బలరామయ్య విజయవాడ రైల్వే స్టేషన్లో అక్కినేనిని చూసాడు. ఆ తరువాత సినిమాలకు పరిచయం చేసాడు. ధర్మపత్ని సినిమాతో అతడి సినీజీవితానికి తెరలేచింది. అప్పటినుండి రకరకాల తెలుగు, తమిళ సినిమాలలో 75సంవత్సరాల పైగా నటించాడు. ఎన్. టి. ఆర్ తో పాటు తెలుగు సినిమాకి మూల స్తంభంగా గుర్తించబడ్డాడు.మూడు ఫిల్మ్ ఫేర్ తెలుగు అత్యుత్తమ నటుడు పురస్కారాలు అందుకున్నాడు. భారతీయ సినిరంగంలో చేసిన కృషికి దేశంలో పౌరులకిచ్చే రెండవ పెద్ద పురస్కారమైన పద్మ విభూషణ్తో పాటు భారత సినీరంగంలో జీవిత సాఫల్య పురస్కారమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు పొందాడు.అక్కినేని నాగేశ్వరరావు కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం రామాపురంలో 1924 సెప్టెంబర్ 20 న అక్కినేని వెంకటరత్నం, పున్నమ్మ దంపతులకు జన్మించాడు. చిన్ననాడే నాటకరంగం వైపు ఆకర్షితుడై అనేక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించాడు. అక్కినేనితో అన్నపూర్ణ వివాహం 1949 ఫిబ్రవరి 18న జరిగింది. ఆమె పశ్చిమగోదావరి జిల్లా దెందులూరులో 1933 ఆగస్టు 14న జన్మించింది. వారికి ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు –అక్కినేని వెంకట్, నాగార్జున, సత్యవతి, నాగ సుశీల, సరోజా. భార్య పేరుతో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించాడు. అన్నపూర్ణ స్టూడియోస్ బేనర్ ద్వారా, కుమారుడు అక్కినేని నాగార్జున, మనవళ్లు సుమంత్, అఖిల్ సహా పలువురు నటీనటుల్నీ, దర్శకుల్నీ పరిచయం చేశాడు.అక్కినేని నాగేశ్వరరావు 91 సంవత్సరాల వయసులో 2014, జనవరి 22 న మరణించాడు. అర్థరాత్రి దాటాక ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండడంతో కుటుంబసభ్యులు 2.45 గంటల సమయంలో బంజారాహిల్స్ లోని కేర్ ఆసుపత్రి తీసుకువెళ్ళారు. పదినిమిషాలకే వైద్యుల బృందంతో పరిశీలించగా మృతిచెందారని నిర్ధారణ అయింది.

# ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్.. ఆల్‌టైమ్ రికార్డ్‌కు రెండు వికెట్ల దూరంలో అర్ష్‌దీప్ సింగ్

**ఇంగ్లండ్‌తో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్**

**బుధవారం నాడు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఫస్ట్ టీ20**

**ఇప్పటివరకు భారత్ తరపున టీ20ల్లో మొత్తం 95 వికెట్లు తీసిన అర్ష్‌దీప్**

**మరో రెండు వికెట్లు తీస్తే.. టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు**

**ప్రస్తుతం 96 వికెట్లు పడగొట్టి టాప్‌లో ఉన్న స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ రేపు ప్రారంభం కానుంది. మొత్తం 5 మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి మ్యాచ్ బుధవారం నాడు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా మీడియం ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఓ ఆల్‌టైమ్ రికార్డ్‌కు చేరువలో ఉన్నాడు. ఈ లెఫ్టార్మ్ పేసర్ ఇప్పటివరకు భారత్ తరపున టీ20ల్లో మొత్తం 95 వికెట్లు పడగొట్టాడు. కాగా, దేశం తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అవతరించడానికి కేవలం రెండు వికెట్ల దూరంలో ఉన్నాడు.లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ప్రస్తుతం 79 ఇన్నింగ్స్‌లలో 25.09 సగటు, 18.7 స్ట్రైక్ రేట్‌తో 96 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఇక అర్ష్‌దీప్ ఇప్పటివరకు 60 టీ20లు ఆడి, 18.1 సగటు, 13.05 స్ట్రైక్ రేట్‌తో 95 వికెట్లు తీశాడు. మరో రెండు వికెట్లు సాధిస్తే.. టీమిండియా తరపున టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అవతరిస్తాడు. అలాగే ఈ సిరీస్‌లో టీ20 ఇంటర్నేషనల్స్‌లో 100 వికెట్ల మైలురాయిని చేరుకునే తొలి భారతీయ బౌలర్‌గా నిలిచే అవకాశం కూడా అర్ష్‌దీప్‌కు ఉంది. అతనితో పాటు హార్దిక్ పాండ్యా కూడా 89 వికెట్లు (97 ఇన్నింగ్స్‌లలో) పడగొట్టి వంద వికెట్ల ఫీట్‌కు దగ్గరలో ఉన్నాడు. ఓవరాల్‌గా అర్ష్‌దీప్ సింగ్ మరో ఐదు వికెట్లు తీస్తే పొట్టి ఫార్మాట్‌లో 100 వికెట్లు సాధించిన 20వ బౌలర్‌గా అవతరిస్తాడు. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో బంతితో క్లిక్ చెలరేగితే పాండ్యా కూడా ఈ అరుదైన ఘనత సాధించే అవకాశం ఉంది. అత్యధిక అంతర్జాతీయ టీ20లు ఆడిన జట్లలో టీమిండియా (242) రెండో స్థానంలో ఉన్నప్పటికీ భారత బౌలర్లలో ఎవరూ ఇంతవరకు 100 వికెట్ల మార్క్‌ను పూర్తి చేయకపోవడం గమనార్హం. అటు పాక్ (253) ఇప్పటివరకు అత్యధిక టీ20లు ఆడిన జట్టుగా మొదటి స్థానంలో ఉంది.

టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్లు
యుజ్వేంద్ర చాహల్- 96
అర్ష్‌దీప్ సింగ్- 95
భువనేశ్వర్ కుమార్- 90
జస్ప్రీత్ బుమ్రా- 89
హార్దిక్ పాండ్యా- 89

# అండర్-19 ఉమెన్స్ వరల్డ్‌కప్... మలేషియాపై భారత్ బంపర్ విక్టరీ

**కౌలాలంపూర్ వేదికగా మలేషియా, భారత్ మ్యాచ్**

**10 వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టును చిత్తు చేసిన యువ భారత్**

**టీమిండియా బౌలర్ల ధాటికి 31 పరుగులకే కుప్పకూలిన మలేషియా**

**2.5 ఓవర్లలోనే 32 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా**

**ఐదు వికెట్లతో రాణించిన వైష్ణవి శర్మ**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ అండర్-19 ఉమెన్స్ టీ20 వరల్డ్‌కప్‌లో భాగంగా కౌలాలంపూర్ వేదికగా మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు బంపర్ విక్టరీ సాధించింది. యువ భారత్ ఏకంగా 10 వికెట్ల తేడాతో ప్రత్యర్థి జట్టును చిత్తు చేసింది. మలేషియా నిర్దేశించిన 32 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వికెట్ నష్టపోకుండా టీమిండియా 2.5 ఓవర్లలోనే ఛేదించింది.

ఓపెనర్లు గొంగడి త్రిష (21), కమిలిని (4) పరుగులు చేశారు. తెలుగమ్మాయి త్రిష 12 బంతుల్లో 5 బౌండరీలతో 21 రన్స్ చేయడం విశేషం. అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన మలేషియాను భారత బౌలర్లు బెంబేలెత్తించారు. టీమిండియా బౌలర్ల ధాటికి ఆతిథ్య జట్టు 14.3 ఓవర్లలో 31 పరుగులకే చాపచుట్టేసింది. మలేషియా బ్యాటర్లలో ఒక్కరంటే ఒక్కరు కూడా డబుల్ డిజిట్ స్కోర్ నమోదు చేయలేదు. అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఆ జట్టు బ్యాటర్లలో హుస్నా(5), అలియా (5) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఏకంగా నలుగురు డకౌట్ అయ్యారు. ఇక భారత బౌలర్లలో స్పిన్నర్ వైష్ణవి శర్మ హ్యాట్రిక్ వికెట్లు తీయడంతో పాటు మొత్తంగా 5 వికెట్లు పడగొట్టి మలేషియా పతనాన్ని శాసించింది. అలాగే ఆయుశి 3, జోశిత 1 వికెట్ పడగొట్టారు. 5 వికెట్లతో రాణించిన వైష్ణవి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది. కాగా, ఈ టోర్నీలో ఇది యువ భారత్‌కు రెండో విజయం. టీమిండియా తన మొదటి మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను మట్టికరిపించిన విషయం తెలిసిందే.

# టీమిండియాతో వైట్ బాల్ సిరీస్.. ఇంగ్లాండ్ వైస్ కెప్టెన్‌గా యువ క్రికెటర్





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్‌తో జరగనున్న వైట్ బాల్ సిరీస్‌కు ముందు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు తమ జట్టు వైస్ కెప్టెన్ ను ప్రకటించింది. సూపర్ ఫామ్ లో ఉన్న యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. ప్రస్తుతం ఇంగ్లాండ్ కెప్టెన్ గా బట్లర్ కొనసాగుతుండగా.. సీనియర్లపై వేటు వేయడంతో వైస్ కెప్టెన్ ఎవరనే విషయంలో సందిగ్ధత నెలకొంది. అయితే ఫామ్ లో ఉన్న బ్రూక్ పై ఆ దేశ క్రికెట్ బోర్డు నమ్మకముంచింది. జనవరి 22 నుంచి టీమిండియాతో జరగబోయే టీ20 సిరీస్ నుంచి బ్రూక్ వైస్ కెప్టెన్ బాధ్యతలు స్వీకరిస్తాడు. గత ఏడాది బట్లర్ గైర్హాజరీతో ఇంగ్లాండ్ కెప్టెన్ బాధ్యతలు చేపట్టిన బ్రూక్..తన తొలి సెంచరీతో రికార్డ్ పట్టేశాడు. అతి చిన్న వయసులో ఇంగ్లాండ్ తరపున వన్డేల్లో సెంచరీ చేసిన ఆటగాడిగా నిలిచాడు. 94 బంతుల్లో 13 ఫోర్లు.. 2 సిక్సర్లతో 110 పరుగులు చేసి వన్డే కెరీర్ లో తొలి సెంచరీని నమోదు చేశాడు. 25 సంవత్సరాల 215 రోజుల వయస్సులో బ్రూక్ సెంచరీ సాధించి ఇంగ్లాండ్ భవిష్యత్ స్టార్ గా కితాబులందుకున్నాడు. టెస్టుల్లో సూపర్ ఫామ్ తో దూసుకెళ్తున్న ఈ యువ ప్లేయర్ వన్డేల్లోనో అదే జోరు కొనసాగించాలని ఇంగ్లాండ్ మ్యానేజ్ మెంట్ ఆశిస్తుంది. 26 ఏళ్ళ బ్రూక్.. 2022 లో వెస్టిండీస్‌తో జరిగిన టీ20 ద్వారా అంతర్జాతీయ క్రికెట్ లో అరంగేట్రం చేశాడు. ఫార్మాట్ ఏదైనా ఈ ఇంగ్లీష్ యువ క్రికెటర్ అద్భుతంగా రాణిస్తున్నాడు. 39 టీ20ల్లో 707 పరుగులు.. 20 వన్డే మ్యాచ్ ల్లో 719 పరుగులు చేశాడు. టెస్ట్ క్రికెట్ లోనూ టాప్ ఫామ్ లో ఉన్నాడు. అంతర్జాతీయ కెరీర్ లో ఇప్పటివరకు 9 సెంచరీలు.. 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# రష్మీ గౌతమ్ అద్భుతమైన లుక్స్



# మెగా ఫ్యాన్స్ ఆశలన్నీ ఆ సినిమాపైనే..!



మెగా ఫ్యామిలీకి లాస్ట్ ఇయర్ బాగా కలిసొచ్చిందని అభిమానులు సంబరాలు చేసుకున్నారు. చిరంజీవిని 'పద్మవిభూషణ్' వరించడం, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఎక్కడం, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించి పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టడం, చెన్నై వేల్స్ యూనివర్శిటీ నుంచి రామ్ చరణ్ గౌరవ డాక్టరేట్ పొందడం, నాగబాబుకు ఏపీ మంత్రి వర్గంలో చోటు ఖరారవ్వడం.. ఇవన్నీ మెగా ఫ్యాన్స్ ను ఉత్సాహ పరిచాయి. కానీ సినిమాల పరంగా మాత్రం వారు చాలా నిరుత్సాహానికి గురవుతున్నారు.మెగా హీరోలు గత కొన్నాళ్లుగా బాక్సాఫీస్ దగ్గర సరైన విజయాలు అందుకోలేకపోతున్నారు. 'భోళా శంకర్'తో చిరంజీవి భారీ డిజాస్టర్ చవి చూశారు. మెగా మేనమామ-మేనల్లుడు పవన్ కల్యాణ్, సాయి ధరమ్ తేజ్ తొలిసారిగా కలిసి నటించిన 'బ్రో' సినిమా ఆశించిన సక్సెస్ సాధించలేదు. వరుణ్ తేజ్ సోలోగా హిట్టు కొట్టి చాలా ఏళ్లైంది. 'గని', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్', 'మట్కా' సినిమాలు దారుణంగా ఫెయిల్ అయ్యాయి. 'ఉప్పెన' తర్వాత వైష్ణవ్ నటించిన ఒక్క సినిమా కూడా హిట్టవ్వలేదు. చివరగా వచ్చిన 'ఆదికేశవ' డిజాస్టర్ అయింది.ఇక రామ్ చరణ్ సోలోగా సక్సెస్ సాధించి ఏళ్లు గడిచిపోయింది. తన తండ్రితో ఫస్ట్ టైం పూర్తి స్థాయిలో స్క్రీన్ షేర్ చేసుకున్న 'ఆచార్య' మూవీ డిజార్డర్ గా మారింది. %===% స్టార్ డమ్ కూడా ఈ చిత్రాన్ని కాపాడలేకపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో 'గేమ్ ఛేంజర్' సినిమాతో చెర్రీ సోలోగా బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టి చూపించాలని మెగా అభిమానులు బలంగా కోరుకున్నారు. కానీ సంక్రాంతికి రిలీజైన ఈ చిత్రం కూడా తీవ్ర నిరాశ పరిచింది. దీంతో నెట్టింట యాంటీ ఫ్యాన్స్ నుంచి విపరీతమైన ట్రోలింగ్ ఎదుర్కోవాల్సి వచ్చింది.

'గేమ్ ఛేంజర్' చిత్రానికి మిక్స్ టాక్ వచ్చినప్పటికీ, ఓపెనింగ్ డే భారీ వసూళ్లను రాబట్టినట్లుగా గొప్పగా చెప్పుకున్నారు. రెండో రోజు నుంచి మేకర్స్ కూడా సైలెంట్ అయిపోయారు. ఫస్ట్ వీకెండ్ వరకూ సోషల్ మీడియాలో డిపెండ్ చేసుకుంటూ వచ్చిన ఫ్యాన్స్ సైతం.. ఆ తర్వాత మెల్లిమెల్లిగా రిజల్ట్ ను యాక్సెప్ట్ చేయడం మొదలుపెట్టారు. కానీ ఎన్నో హోప్స్ పెట్టుకున్న సినిమా డిజాస్టర్ అయిందనే విషయాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో రాబోయే 'విశ్వంభర' మూవీ ఈ గాయాన్ని మర్చిపోయేలా చేస్తుందని భావిస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ "విశ్వంభర". సంక్రాంతికి ఈ సినిమానే విడుదల అవ్వాల్సింది. కానీ రామ్ చరణ్ మూవీ కోసం వాయిదా వేసుకున్నారు. సమ్మర్ స్పెషల్ గా రిలీజ్ చెయ్యాలని మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. ఈ సినిమా మంచి సక్సెస్ సాధిస్తే, మళ్ళీ సెలబ్రేషన్స్ మోడ్ లోకి వచ్చేయొచ్చని ఫ్యాన్స్ అంతా ఎదురు చూస్తున్నారు. రిలీజ్ డేట్ ఫిక్స్ చేసిన తర్వాత ఈ సినిమాకి సోషల్ మీడియాలో డ్యూటీ చెయ్యాలని నిర్ణయించుకున్నారు.

నిజానికి మెగా ఫ్యాన్స్ కోసం 'విశ్వంభర'తో పాటుగా 'హరి హర వీరమల్లు' సినిమా కూడా రాబోతోంది. మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని నిర్మాతలు ప్రకటించారు కూడా. కానీ పవన్ కల్యాణ్ షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండటం, ఈ గ్యాప్ లో ఆ డేట్ మీద మరికొన్ని ఇతర సినిమాలు కర్చీఫ్స్ వేస్తుండటంతో.. వీరమల్లు రాకపై అందరిలో సందేహాలు మొదలయ్యాయి. అందుకే చిరంజీవి చిత్రం మీదనే ఇప్పుడు అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. మరి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సక్సస్ సాధిస్తుందో వేచి చూడాలి. ఇకపోతే పవన్ కల్యాణ్ ప్రస్తుతం నటిస్తున్న వీరమల్లు, OG.. సాయి దుర్గ తేజ్ SYG - సంబరాల ఏటిగట్టు' సినిమాలు ఈ ఏడాదే విడుదల కాబోతున్నాయి.

# నుష్రత్ భరుచ్చా యొక్క సిజ్లింగ్ క్లిక్‌లు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com